NRT
AP Non Resident Telugu Society

# E - Magazine June 2026 Edition




రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ఆధునిక సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు జూన్ 2 నుంచి 7 వరకు రష్యాలో పర్యటించారు

## అమరావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా

# సింగపూర్‌లో సీఎం అడుగులు

NRT
AP Non Resident Telugu Society

Andhra Pradesh Non - Resident Telugu Society
(An Entity of Govt of AP)

AP Non Resident Telugu Society

## » విషయ సూచిక


| విషయం | పేజి నెం. |
|---|---|
| » అమరావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా సింగపూర్‌లో సీఎం అడుగులు | 3 |
| » స్పేస్ సిటీ నుంచి సెమీకండక్టర్ల వరకు కొత్త అవకాశాలపై చర్చలు | 5 |
| » G-7 వేదికపై భారత్ స్వరం వినిపించిన మోదీ | 7 |
| » ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) 2026 ప్రవాసాంధ్రులకు ముఖ్య విజ్ఞప్తి | 9 |
| » ప్రవాసాంధ్రుల సంక్షేమం - కూటమి ప్రభుత్వ రెండేళ్ళ ప్రస్థానం | 12 |
| » విదేశాలకు వెళ్లే వారి రక్షణకు గ్రామ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ | 15 |
| » APTA — సేవా స్ఫూర్తికి ప్రతీక | 16 |
| » రాజధాని- అమరావతి అమరావతికి హరిత హారం | 17 |
| » ప్రవాసాంధ్ర వైభవం | |
| బహ్రెయిన్ లో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో విశేష పాత్ర పోషిస్తున్న ప్రవాసాంధ్రులు | 18 |
| » APNRT వార్తలు | |
| మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC) APNRT సొసైటీ 24/7 హెల్ప్‌లైన్ — జూన్ 2026 అప్డేట్ | 20 |
| » ఆంధ్రప్రదేశ్ పర్యాటకం - మంచు తెరల మధ్య మేల్కొనే గ్రామం | 22 |
| » విదేశీ చట్టాలు-శిక్షలు | |
| ప్రవాసాంధ్రులారా: మీరు నివసిస్తున్న దేశ చట్టాలను తెలుసుకోండి — మీ భవిష్యత్తును రక్షించుకోండి | 24 |
| సౌదీ అరేబియా చట్టాలు & శిక్షలు 2026 | 28 |
| » ఆంధ్ర సాహిత్యం - తెలుగు కవిత్వ వైభవానికి చిరునామా.. శ్రీనాథుడు | 31 |
| » పండుగలు విశేషాలు | |
| ధర్మ రక్షణ, సత్యం కోసం ప్రాణాలనైనా అర్పించాలనే ఉన్నతమైన సందేశాన్ని ఇచ్చే 'మొహర్రం' | 33 |
| » ప్రత్యేక వ్యాసం - ప్రవాస తెలుగు ప్రతిభ.. రాష్ట్ర ప్రగతికి బాట | 34 |
| » మేధో మథనం - పరస్పరత్వంతో... ఆనందమయ జీవనం | 38 |
| » సమస్య-పరిష్కారం - ఏపీఎన్ఆర్టీ సెల్ చొరవతో ఆస్తి వివాదంలో సత్వర న్యాయం | 40 |
| » మన వంటలు - సున్నుండలు — ఆంధ్రుల సంప్రదాయ పోషకాహారం | 44 |




info@apnrts.com www.apnrts.ap.gov.in /APNRTSOCIETY /APNRTSOfficial 24/7 APNRTS హెల్ప్‌లైన్ +91 863 2340678 +91 85000 27678

## అమరావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా

# సింగపూర్‌లో సీఎం అడుగులు



అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక రంగంలో పెట్టుబడులను ఆహ్వానించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 15, 16 తేదీలలో రెండు రోజుల పాటు సింగపూర్ లో పర్యటించారు. ఇందులో భాగంగా సీఐఐ (Confederation of Indian Industry) వార్షిక వ్యాపార సదస్సులో పాల్గొని రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను ప్రపంచ వ్యాపారవేత్తలకు వివరించారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్ తో సుమారు 30 నిమిషాలపాటు సమావేశమయ్యారు. సెమీకండక్టర్ తయారీ రంగంలో సహకారం, కృత్రిమ మేధ (AI), క్వాంటం కంప్యూటింగ్, విశ్వవిద్యాలయ పరిశోధనలు,అమరావతి పట్టణాభివృద్ధి, పోర్టులు, విమానాశ్రయాల అభివృద్ధి, తదితర రంగాల్లో పెట్టుబడి అవకాశాలను చర్చించారు. అమరావతిని ప్రపంచ స్థాయి "గ్రీన్ అండ్ లివబుల్ సిటీ"గా తీర్చిదిద్దే ప్రణాళికలను సీఎం వివరించారు. పట్టణ పాలన, మౌలిక సదుపాయాలు, స్మార్ట్ సిటీ నిర్వహణలో సింగపూర్ అనుభవాన్ని పంచుకోవాలని కోరారు. స్టార్టప్ ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటల్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా






సెంటర్లు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి పెట్టుబడులను ఆహ్వానించారు. సింగపూర్ మాజీ హెడ్ ఆఫ్ సివిల్ సర్వీస్ లిమ్ సియాంగ్ గువాన్ మరియు కరణ్ బజ్వాతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ల ఏర్పాటు, కృత్రిమ మేధ (AI) ఆధారిత పాలన, క్లౌడ్ ఆధారిత ప్రభుత్వ సేవలు, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి (Skill Development),యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ వంటి అంశాలపై చర్చలు జరిపారు. సింగపూర్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ పరిపాలనా నమూనాల్లో ఒకటిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన లిమ్,సింగపూర్ పరిపాలనా



విధానాలు, అమరావతి అభివృద్ధి, సమర్థవంతమైన ప్రజాపాలన,స్మార్ట్ గవర్నెన్స్,ప్రజాసేవల డిజిటలైజేషన్, పట్టణాభివృద్ధి అంశాలపై తన అనుభవాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఆసియాలో ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ YCH Group ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాబర్ట్ యాప్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. , కృష్ణపట్నం పోర్టుల అభివృద్ధి, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటు, గిడ్డంగుల (Warehousing) మౌలిక సదుపాయాలు,ఎగుమతి-దిగుమతి రంగ విస్తరణ వంటి పలు అంశాలపై చర్చించారు. సింగపూర్‌లోని ప్రముఖ National University of Singapore అధ్యక్షుడు Tan Eng Chye ను కలిసిన సీఎం, అమరావతిలో NUS శాఖ లేదా శాటిలైట్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అమరావతిని అంతర్జాతీయ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. సింగపూర్‌లోని భారత హైకమిషనర్ Shilpak Ambule తో సమావేశమై పెట్టుబడులు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, రోబోటిక్స్, మెడికల్ డివైసెస్, విద్యా రంగాల్లో సహకార అవకాశాలపై చర్చించారు.ఈ పర్యటన అమరావతి అభివృద్ధి, హైటెక్ పరిశ్రమల పెట్టుబడులు, ప్రపంచ స్థాయి విద్యా సంస్థల భాగస్వామ్యం, భవిష్యత్ సాంకేతిక రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ అవకాశాలు కల్పించే దిశగా కీలక అడుగుగా నిలిచింది.

# స్పేస్ సిటీ నుంచి సెమీకండక్టర్ల వరకు కొత్త అవకాశాలపై చర్చలు




రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ఆధునిక సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జూన్ 2 నుంచి 7 వరకు రష్యాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత St. Petersburg International Economic Forum 2026 (SPIEF-2026)లో పాల్గొని పలు అంతర్జాతీయ సంస్థలు, రష్యా ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రష్యాకు చెందిన ప్రముఖ సంస్థ RUSAL ప్రతినిధులతో సమావేశమైన లోకేష్, రాష్ట్రంలో ఇప్పటికే ప్రతిపాదిత అల్యూమినా ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. అల్యూమినియం తయారీ, ఆటోమోటివ్, ఏరోస్పేస్ రంగాలకు అవసరమైన విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. భారతదేశంలోని ఏకైక కార్యాచరణలో ఉన్న అంతరిక్ష కేంద్రం Satish Dhawan Space Centre







శ్రీహరికోట ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని పేర్కొంటూ, తిరుపతి వద్ద ప్రతిపాదిత 2,800 ఎకరాల స్పేస్ సిటీ ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టాలని రష్యా సంస్థలను ఆహ్వానించారు. ఉపగ్రహ తయారీ, లాంచ్ వెహికల్ అసెంబ్లీ, ఏవియానిక్స్ రంగాల్లో అవకాశాలను వివరించారు. రష్యా అణుశక్తి సంస్థ Rosatom ప్రతినిధులతో సమావేశమైన లోకేష్, రాష్ట్రంలో చిన్న మాడ్యులర్ అణు రియాక్టర్ల ఏర్పాటు, శక్తి ఉత్పత్తి, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానించారు. రష్యాకు చెందిన Giredmet Institute ప్రతినిధులతో సమావేశమై ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ప్రాసెసింగ్ హబ్, నెల్లూరులో మాగ్నెట్ తయారీ యూనిట్ ఏర్పాటుపై చర్చించారు.



సెమీకండక్టర్ గ్రేడ్ కెమికల్స్, వ్యూహాత్మక ఖనిజాల రంగాల్లో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించారు. రైల్వే కోచ్‌లు, మెట్రో రైలు భాగాల తయారీ, స్మార్ట్ సిటీ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్, పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రముఖ రష్యా సంస్థలతో చర్చలు జరిపారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలో ప్రసంగించిన లోకేష్, 2030 నాటికి భారత్-రష్యా ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని సాధించడంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అంతరిక్షం, AI, సెమీకండక్టర్లు, డ్రోన్లు, ఏరోస్పేస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో పెట్టుబడులకు రాష్ట్రం సిద్ధంగా ఉందని వివరించారు.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# G-7 వేదికపై భారత్ స్వరం వినిపించిన మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 19 వరకు ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో పర్యటించి పలు కీలక సమావేశాలు నిర్వహించారు. ఈ పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, పెట్టుబడుల ఆకర్షణ, సాంకేతిక సహకారం, అంతర్జాతీయ అంశాలపై చర్చలు ప్రధానంగా నిలిచాయి. ఇది మోదీకి ప్రధానిగా 100వ విదేశీ పర్యటన కావడం విశేషం.ఫ్రాన్స్‌లోని ఎవియన్ నగరంలో జరిగిన G-7 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధ, ఇంధన భద్రత, సముద్ర రవాణా భద్రత, మధ్యప్రాచ్య పరిస్థితులు, అంతర్జాతీయ శాంతి భద్రతలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. G-7 సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు Donald Trump, జర్మనీ ఛాన్సలర్ Friedrich Merz, బ్రిటన్ ప్రధాని Keir Starmer, కెనడా ప్రధాని Mark Carney తదితర ప్రపంచ నాయకులతో మోదీ సమావేశమయ్యారు. వాణిజ్యం, రక్షణ, సాంకేతికత, వ్యూహాత్మక భాగస్వామ్యాలపై చర్చలు జరిగాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు Emmanuel Macronతో ప్రధాని మోదీ సమావేశమై భారత్–ఫ్రాన్స్ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంపై సమీక్ష నిర్వహించారు. రక్షణ, అంతరిక్షం, అణుశక్తి, కృత్రిమ మేధ (AI), డిజిటల్ టెక్నాలజీ, పెట్టుబడుల రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు చర్చలు జరిగాయి. ఇరు నాయకులు కలిసి "భారత్ ఇన్నోవేట్స్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత్, ఫ్రాన్స్‌కు చెందిన స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు




పాల్గొన్నాయి. స్వతంత్ర స్లోవేకియా ఏర్పడిన తర్వాత ఆ దేశాన్ని సందర్శించిన తొలి భారత ప్రధాని మోదీ కావడం విశేషం. స్లోవేకియా ప్రధాని Robert Fico, అధ్యక్షుడు Peter Pellegriniలతో సమావేశమై వాణిజ్యం, తయారీ రంగం, ఆటోమొబైల్ పరిశ్రమ, రైల్వేలు, సాంకేతిక సహకారంపై చర్చించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. స్లోవేకియా ప్రభుత్వం ప్రధాని మోదీకి తమ దేశ అత్యున్నత పౌర పురస్కారం "Order of the White Double Cross"ను ప్రదానం చేసింది. భారత్–స్లోవేకియా సంబంధాల అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.







info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) 2026

# ప్రవాసాంధ్రులకు ముఖ్య విజ్ఞప్తి




త్వరపడండి! ఓటర్ లిస్ట్‌లో మీ పేరు నమోదు చేసుకోండి / ధృవీకరించుకోండి. ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) ప్రవాసాంధ్రులకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.ఎలక్షన్ కమిషన్ 15 జూన్ 2026 నుంచి 14 జూలై 2026 వరకు Special Intensive Revision (SIR) నిర్వహిస్తోంది. ఈ సమయంలో Booth Level Officers (BLOs) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాన్ని రెండు కాపీలు అందజేస్తారు.2002 ఓటర్ లిస్టు లో ఉన్న మే ఓటు లేదా మీ కుటుంబ పెద్దల వివరములు మీ ప్రస్తుత వివరాలు పొందుపరచాలి. ఎన్యూమరేషన్ ఫారంలోని వివరాలను పూర్తి చేసి, గడువులోగా ఒక కాపీని బీఎల్‌ఓ (BLO) గారికి అందజేసి, రెండో కాపీపై సంతకం తీసుకోవాలి.

## ముఖ్య సూచనలు

- ముందుగా 2002 ఓటర్ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో చెక్ చేయండి
- పేరు ఉంటే, ఆ వివరాలను Enumeration Form లో నమోదు చేయండి
- పేరు లేకపోతే, మీ తల్లిదండ్రులు/తాతయ్య/నానమ్మల ఓటర్ వివరాలు ఇవ్వాలి
- విదేశాల్లో ఉంటే, మీ కుటుంబ సభ్యులు మీ తరపున ఫ్హారం నింపి మీ సంతకంతో బి ఎల్ ఓ కి అందచేయవచ్చును.



- ఎన్యూమరేషన్ ఫారంను ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చు

## నియమాలు

1. Mobile Number Linking
మీ EPIC కు మొబైల్ నంబర్ లింక్ అయి ఉండాలి.
2. Aadhaar & Voter Name Match
ఆధార్ మరియు Voter IDలో పేరు ఒకేలా ఉండాలి.

## SIR ముఖ్య తేదీలు

- జూన్ 15 – జూలై 14 : BLOల ద్వారా ఇంటింటి సర్వే
- జూలై 14 లోపు : పోలింగ్ బూత్‌ల సర్దుబాటు
- జూలై 21 : ముసాయిదా ఓటరు జాబితా విడుదల
- జూలై 21 – ఆగస్టు 20 : క్లెయిమ్స్ & అభ్యంతరాల స్వీకరణ
- జూలై 21 – సెప్టెంబర్ 18: క్లెయిమ్స్ & అభ్యంతరాల పరిష్కారం
- సెప్టెంబర్ 22 : తుది ఓటర్ల జాబితా ప్రచురణ

## మీ ప్రస్తుత ఓటు వివరాలను ఎలా తెలుసుకోవాలి?

CEO Andhra వెబ్‌సైట్ లేదా ECI పోర్టల్ ద్వారా మీ ప్రస్తుత ఓటు వివరాలను తెలుసుకోవచ్చు.

1. Ceoandhra.nic.in వెబ్‌సైట్‌కి వెళ్లండి
2. "Search Your Name in Voter List" పై క్లిక్ చేయండి
3. EPIC Number / Mobile Number / ఇతర వివరాలతో సెర్చ్ చేయండి

మీ ఓటుకు అనుసంధానమైన ఫోటో మీ వద్ద ఉండటం మంచిది.

## 2002 ఓటర్ వివరాలు ఎలా తెలుసుకోవాలి?

మీకు 2002 నాటికి ఓటు ఉంటే, మీ నియోజకవర్గంలో ఏ బూత్‌లో ఉన్నదో గుర్తు చేసుకోవాలి.

## వివరాలు తెలుసుకోవడానికి:

1. CEO Andhra Pradesh వెబ్‌సైట్‌కి వెళ్లండి
2. Voter Services పై క్లిక్ చేయండి
3. voters.eci.gov.in ఓపెన్ అవుతుంది
4. "Search Your Name in Last SIR" పై క్లిక్ చేయండి. లేదా ఈ క్రమంలో వెళ్ళండి:
   Click Electoral Rolls → SIR 2002 → District → Constituency → Booth Number

## ఈ విధంగా మీరు తెలుసుకోవచ్చు:

- 2002 ఓటర్ల జాబితా వివరాలు
- నియోజకవర్గం పేరు / నంబర్:
- బూత్ నంబర్ / పార్ట్ నంబర్
- వరుస సంఖ్య (Serial Number)

## మీకు / మీ బంధువులకు ఎవరికీ 2002 జాబితాలో ఓటు లేకపోతే?

ఆ వివరాలు లేకపోయినా మీరు ఎన్యూమరేషన్ ఫారంను BLOకు సమర్పించవచ్చు.

- మీ పేరు డ్రాఫ్ట్ ఓటరు జాబితా లో ప్రకటించిన తరవాత మీకు నోటీసు ఇస్తారు.
- ఎన్నికల సంఘం చెప్పిన 12 పత్రాలలో (ముఖ్యంగా ఆధార్, 10 తరగతి సర్టిఫికెట్)నోటీసులో చెప్పిన ఆఫీస్ కు హాజరయి సమర్పించాలి.
- మీ తరపున బంధువులు / BLA (పార్టీ ప్రతినిధి) హాజరు కావచ్చును .


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678




- మీ జనన స్థలం లేదా తేది సంతృప్తి కరంగా చూపగలిగితే మీకు ఓటు నమోదు చేస్తారు.
- తిరస్కరించిన పక్షం లో మీరు జిల్లా కలెక్టర్ కు ఆపై రాష్ట్ర ఎన్నికల అధికారికి అప్పీల్ చేసుకోవచ్చును
- ఆధార్ కార్డు
- 10వ తరగతి సర్టిఫికేట్
- ఎన్నికల సంఘం పేర్కొన్న ఈ 12 అధికారిక పత్రాలలో ఏదైనా ఒకటి లేదా రెండు సమర్పించాలి:
- జనన ధృవీకరణ పత్రం
- భారతీయ పాస్‌పోర్ట్
- 10వ తరగతి సర్టిఫికేట్
- నివాస ధృవీకరణ పత్రం
- కుల ధృవీకరణ పత్రం (SC/ST/OBC)
- NRC రికార్డు
- కుటుంబ నమోదు పత్రం
- భూమి/ఇల్లు కేటాయింపు పత్రం
- ప్రభుత్వ ఉద్యోగి ID / పెన్షన్ ఆర్డర్
- ఆధార్ కార్డు
- ఇతర ప్రభుత్వ ఆమోదిత పత్రాలు

ఈ పత్రాల ఆధారంగా మీ పుట్టిన తేదీ మరియు స్థల వివరాలను రుజువు చేసుకోవాలి.

## కొత్త ఓట్ల నమోదు

క్రొత్తగా చేరే వారు లేదా ఎన్యూమరేషన్ ఫారంలు సమర్పించలేని NRIలు ఫారం 6A ద్వార దరఖాస్తు బి ఎల్ ఓ ద్వారా ద్వారా నిర్దిష్ట సమయంలో ఆన్లైన్ లో చేసుకోవాలి.

## దీనితోపాటు సమర్పించవలసిన పత్రాలు

1 జూలై 1987కి ముందు పుట్టినవారు

- ఒక Self Proof Document సరిపోతుంది

1 జూలై 1987 – 3 డిసెంబర్ 2004 మధ్య పుట్టినవారు

- మీ డాక్యుమెంట్ + మీ తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరి పత్రం అవసరం

3 డిసెంబర్ 2004 తర్వాత పుట్టినవారు

- మీ డాక్యుమెంట్ + తల్లిదండ్రుల ఇద్దరి పత్రాలు తప్పనిసరి

## కావాల్సిన పత్రాలు

- Passport Size Photo
- Indian Passport Copy
- Valid Visa Copy

## Form 8 – సవరణలు / Voter ID సేవలు

## Form 8 ద్వారా:

- చిరునామా మార్పు
- పేరు / DOB / వయస్సు / లింగం సవరణ
- Voter ID Replacement
- వికలాంగత నమోదు

## APNRTS ప్రత్యేక సహాయ కేంద్రం

Helpline Numbers:
+91 8500027678
+91 8500127678
+91 8500227678
Email: helpline@apnrts.com
Website: https://apnrts.ap.gov.in


గడువు లోపు Form సమర్పించకపోతే Draft Electoral Roll నుండి మీ పేరు తొలగించబడుతుంది.

మీ ఓటు – మీ హక్కు, మీ బాధ్యత

ఈ సమాచారాన్ని ఇతర ప్రవాసాంధ్రులతో తప్పక పంచుకోండి.

## ప్రవాసాంధ్రుల సంక్షేమం -

# కూటమి ప్రభుత్వ రెండేళ్ళ ప్రస్థానం




ప్రవాసాంధ్రుల సంక్షేమం, భద్రత మరియు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రవాసాంధ్రులకు మెరుగైన సేవలు అందించేందుకు, వారి హక్కులను పరిరక్షించేందుకు మరియు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.

ప్రవాసాంధ్రుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం, విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సహాయం అందించడం, బీమా రక్షణ కల్పించడం, ఆధ్యాత్మిక సేవలను అందుబాటులోకి తేవడం, అలాగే అమరావతిలో ప్రపంచస్థాయి NRT ఐకాన్ భవన నిర్మాణం వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. కూటమి ప్రభృత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరియు APNRT సంస్థ చేపట్టిన కార్యక్రమాలను రాష్ట్ర ఎన్నారై శాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాసరావు మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2024 నవంబర్ 7వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవాసాంధ్రుల

సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారులతో సమీక్షించారు.

వారి సూచనల ప్రకారం G.O.Ms.No.658, dt. 7-4-2025 ద్వారా జిల్లా కేంద్రాలలో ప్రత్యేకంగా NRI గ్రీవెన్స్ సెల్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తరువాత వీటిని మైగ్రేషన్ మేనేజ్ మెంట్ సెంటర్లుగా మారుస్తూ ఇటీవల G.O.Rt.No.1072, తేదీ. 27.05.2026 ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రవాసాంధ్రులకు ఎదురయ్యే అన్ని సమస్యలకు తగిన పరిష్కారం ఈ కేంద్రాల ద్వారా లభించనుంది. దీనికోసం అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకాన్ని ప్రకటించారు. కేవలం 590 రూ.లతో ఉద్యోగులకు మూడేళ్లు 218 రూ.లతో విద్యార్థులకు ఒక సంవత్సరం పాటు భీమా సౌకర్యం కల్పించబడింది. ఇప్పటివరకు 12990 మంది ఈ భీమా పథకంలో సభ్యులుగా చేరారు.

APNRT ఆధ్వర్యంలో అక్టోబర్ 2025న విజయవాడలో విదేశీ సంపర్క్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. దీని ద్వారా ప్రవాసులకు అవసరమైన సేవలను విస్తృతపరచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి.

APNRT ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న 24X 7 హెల్ప్ లైన్ ద్వారా ఈ రెండేళ్ల కాలంలో సుమారు 39 వేల మంది వివిధ సేవలను పొందారు. NRI నిధులతో అమరావతిలో APNRT ప్రతిష్టాత్మకంగా చేపట్టిన NRT ఐకాన్ భవనం బేస్మెంట్ నిర్మాణం పూర్తయింది. దీనికోసం సుమారు 132 కోట్ల NRI నిధులు ఖర్చు చేయడం జరిగింది. తదుపరి సుమారు 800 కోట్లతో super structure నిర్మాణం మొదలైంది. 2028 మే చివరికల్లా ఈ నిర్మాణం పూర్తయ్యే విధంగా APNRT చర్యలు చేపట్టింది.

ఈ హెల్ప్ లైన్ ద్వారా ఈ రెండేళ్ల కాలంలో వివిధ దేశాలలో మరణించిన 527 మంది మృతదేహాలను వారి వారి స్వగ్రామానికి తరలించడానికి కావలసిన సహాయం అందిచడంతో పాటు అంబులెన్సు సేవలు అందించడం జరిగింది. వేర్వేరు కారణాలతో ఇతర దేశాలలో మరణించిన తెలుగు వారి కుటుంబ సభ్యులు 27మందికి రూ. 50 వేల చొప్పున ఎక్స్గ్రేషియా అందించడం జరిగింది.

ప్రవాసాంధ్రులకు, దివ్య క్షేత్రమైన తిరుమలలో వారానికి నాలుగు రోజుల్లో, రోజుకు 50 బ్రేక్ దర్శనాలు 50 సుపథం దర్శనాల కోటాను ప్రత్యేకంగా కేటాయించి, అలాగే రాష్ట్రంలోని ఇతర 7 ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక దర్శనాలు కల్పించడం జరుగుతుంది. వీటి ద్వారా ఈ రెండేళ్లలో సుమారు తిరుమలను 6500 NRI లు ఇతర దేవాలయాలతో కలిపి మొత్తం 8250 NRI లు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. APNRT హెల్ప్ లైన్ కు గత రెండేళ్ల కాలంలో 669 గ్రీవెన్స్ అందాయి. వీటిలో 630 పరిష్కరించబడ్డాయి.

అధిక వేతనాలకు ఆశపడి నకిలీ ఏజెంట్ల ద్వారా కాంబోడియా, మయన్మార్ దేశాలలో ఇరుక్కుపోయి సైబర్ నేరాలకు చిక్కుకుపోయిన 144 మంది ప్రవాసాంధ్రులను సురక్షితంగా స్వరాష్ట్రానికి రప్పించడం జరిగింది.

ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ సమయంలో న్యూ ఢిల్లీలోని A.P.Bhavan, భారత విదేశీ మంత్రిత్వ శాఖ, ఆయా దేశాలలోని ఎంబస్సీలతో నిరంతరం పర్యవేక్షిస్తూ ఆయా దేశాలలో ఇరుక్కుపోయిన వారిని సురక్షితంగా రప్పించడం జరిగింది.

NRT
AP Non Resident Telugu Society

# ప్రవాసాంధ్రుల సంక్షేమమే APNRTS లక్ష్యం

## ఉచిత సభ్యత్వంతో పొందే సేవలు

- ప్రవాసాంధ్ర భరోసా బీమా
- ఇంపోర్ట్ & ఎక్స్‌పోర్ట్ గైడెన్స్
- పుణ్యక్షేత్రాల్లో VIP దర్శనాలు
- ఇండియాకు తిరిగి రావడానికి సహాయం
- ఉచిత అంబులెన్స్ సేవలు, ఇతర సేవలు

QR స్కాన్ చేసి ఫ్రీ మెంబర్ షిప్ పొందండి.



24/7 పూర్తి సమాచారం కోసం మా హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించగలరు.

+91 8632340678 | +91 8500027678 | support@apnrts.com | www.apnrts.ap.gov.in

# విదేశాలకు వెళ్లే వారి రక్షణకు గ్రామ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ

విదేశాలకు ఉపాధి, విద్య, వ్యాపారం తదితర అవసరాల కోసం వెళ్లే ఆంధ్రప్రదేశ్ ప్రజల భద్రత, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు స్థాయిలో విదేశీ వలసలను పర్యవేక్షించేందుకు మహిళా సంరక్షణ కార్యదర్శి (మహిళా పోలీస్)లను మైగ్రేషన్ మానిటరింగ్ అధికారులుగా నియమిస్తూ G.O.Rt.No.12 ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విదేశాలకు వెళ్లే అనేక మంది నకిలీ వీసాలు, అక్రమ రిక్రూట్‌మెంట్, మోసాలు, జీతాలు చెల్లించకపోవడం, చట్టపరమైన ఇబ్బందులు, మానవ అక్రమ రవాణా వంటి సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టరేట్లలో ఏర్పాటు చేసిన మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్లతో సమన్వయం చేసుకుంటూ ఈ అధికారులు పనిచేయనున్నారు. కొత్త విధానం ప్రకారం మహిళా సంరక్షణ కార్యదర్శులు తమ పరిధిలో విదేశాలకు వెళ్లే, వెళ్లిన వారి వివరాలను నమోదు చేయడంతో పాటు సురక్షితమైన, చట్టబద్ధమైన విదేశీ వలసలపై అవగాహన కల్పించనున్నారు. విదేశాల్లో ఉన్న వలసదారులతో ప్రతి మూడు నెలలకు ఒకసారి వాట్సాప్ కాల్ ద్వారా సంప్రదించి వారి పరిస్థితులను తెలుసుకోనున్నారు.అలాగే అక్రమ ఏజెంట్లు, మధ్యవర్తుల కార్యకలాపాలపై నిఘా ఉంచడం, విదేశాల్లో మరణం, అరెస్టు, అదృశ్యం, జీతాలు అందకపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం, ఫిర్యాదుల పరిష్కారానికి తోడ్పడటం వంటి బాధ్యతలు నిర్వర్తించనున్నారు. గ్రామ, వార్డు స్థాయి నుంచే విదేశీ వలసల పర్యవేక్షణ ద్వారా ప్రవాసాంధ్రుల భద్రతకు మరింత రక్షణ కల్పించడంతో పాటు అక్రమ వలసలను అరికట్టడంలో ఈ చర్యలు కీలకంగా మారనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

**GOVERNMET OF ANDHRA PRADESH**
**ABSTRACT**

SGSW Department – Address AP Non-Resident Telugu Citizens Issues – Monitoring of Migrations to Foreign Countries at Swarna Gramam & Swarna Wards – Orders – Issued.

**DEPARTMENT OF SWARNA GRAMAM & SWARNA WARDU**

G.O.RT.No. 12 Dated: 17-06-2026

Read the following:

1. G.O.Rt.No.1072, General Administration (Political-C) Department, dated:27.05.2026.
2. From the Director, SGSW, Vijayawada , vide their e-File No.3291063.

*****

**ORDER:**

The Government of Andhra Pradesh have evolved with a strong Migrants Welfare & Development Policy aiming to alleviate problems faced, to provide Social, Economic & Legal Services to them and established APNRTS at State level and Special Cells at District Collectorates.

2. Further, in the reference 1st read above, in order to resolve all types of grievances Government have decided to establish Migration Management Centres in the District Collectorates and they shall function in-coordination with APNRT Society.

3. In the reference 2nd read above the Director, SGSW Vijayawada has informed that, a considerable number of people from Rural and Urban areas are migrating to foreign countries for employment, education, business and other livelihood opportunities. Many families are sending their members to Gulf Countries and other Nations through Private Agents or Recruitment Agencies. In several cases, migrants are facing problems such as cheated by agents, fake visas, illegal recruitment, human trafficking, exploitation, loss of communication with families, non-payment of salaries, unsafe working conditions and legal issues in foreign countries. Women, Youth and Economically Weaker Sections are becoming increasingly vulnerable due to lack of awareness regarding safe overseas migration procedures. Families remaining in Villages & Wards are also facing emotional, financial and social difficulties when migrants encounter problems in abroad.

4. Further, the Director, SGSW Vijayawada has requested to issue Orders on **Monitoring of Migrations to Foreign Countries** at all Swarna Gramams and Swarna Wards duly designating the Mahila Samrakshana Karyadarsi (Mahila Police) as **Migration Monitoring Officer** to monitor, guide, support and protect overseas migrants and their families in coordination with local police and District Migration Management Centres.

5. The Government after careful examination of the proposal submitted by the Director, SGSW Vijayawada, issues the Order for **Monitoring of Migrations to Foreign Countries** and designated Mahila Samrakshana Karyadarsi (Mahila Police) as **Migration Monitoring Officer** at SGSW Office.

[PTO]

:: 02 ::

Further, the Mahila Samrakshana Karyadarsi (Mahila Police) shall attend following duties to resolve the grievances of the citizens who went / going to other countries:

a. The Mahila Samrakshana Karyadarsi (Mahila Police) shall monitor migrations of Citizens to other Countries at all Swarna Gramam / Swarna Ward Offices jurisdiction.
b. She shall maintain the records of persons current & prospective migrants to foreign countries.
c. She shall collect the particulars of already overseas migrant citizens in her jurisdiction.
d. She shall create awareness on safe and legal migration to foreign countries.
e. She shall make a WhatsApp call once in a three – months to the migrant citizens and know their conditions & record the same.
f. She shall keep an eye on unauthorized agents and middlemen.
g. She shall extent support to the families of overseas migrants during emergencies such as Death in abroad, Detention, Non-payment of salaries, Missing persons, Deportation etc., with the help of local Police and District Migration management Centres.
h. She shall facilitate grievance redressal and counseling services.
i. She shall monitor suspicious migration activities and trafficking.

6. If Mahila Samrakshana Karyadarsi (Mahila Police) post is vacant in any of the SGSWs, the in-charge person shall discharge the above duties.

7. The District Collectors are requested to ensure proper coordination between Migration Monitoring Officers of Swarna Gramam / Swarna Wards and Migration Management Centres established at District Collectorates.

8. The Director, SGSW Vijayawada, shall take necessary action accordingly for effective functioning of Migration Monitoring Officers of all Swarna Gramam and Swarna Ward Office.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**BHASKAR KATAMNENI**
**SECRETARY TO GOVERNMENT (FAC)**

To
The Director, SGSW Vijayawada.
All the District Collectors in the State.
All the Superintendents of Police in the State.
All the Commissioners of the Police in the State
Copy to:
The CEO, APNRTS,
The Director General of Police (HoPF)
The Commissioner, PR&RD.
The Commissioner & Director, MA&UD
PS to Principal Secretary to Hon'ble Chief
Minister OSD to Hon'ble Minister (SGSW).
PS to Chief Secretary.

**//FORWARDED :: BY ORDER//**

**SECTION OFFICER**

# APTA – సేవా స్ఫూర్తికి ప్రతీక




ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి ఐక్యత, అభ్యున్నతి, సంస్కృతి పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ప్రముఖ ప్రవాస తెలుగు సంస్థలలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (APTA) ఒకటి. 2008లో స్థాపించబడిన ఈ సంస్థ, గత 18 సంవత్సరాలుగా అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు, విద్యా సహాయం, సాంస్కృతిక పరిరక్షణ, యువత అభివృద్ధి వంటి అనేక రంగాల్లో విశేష కృషి చేస్తోంది.

విద్యే సమాజాభివృద్ధికి మూలమనే నమ్మకంతో APTA వేలాది మంది విద్యార్థులకు అండగా నిలిచింది. సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న APTA Student Education Program (ASEP) ద్వారా ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తోంది. ఇప్పటి వరకు రూ.18 కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లను అందించి 10,000 మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసింది. మహిళల అభివృద్ధి కోసం APTA Women Empowerment Program (AWEP)ను నిర్వహిస్తోంది. మహిళలు తమ ఆలోచనలు పంచుకునేందుకు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు, వృత్తిపరమైన మరియు వ్యక్తిగత అభివృద్ధి సాధించేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తోంది.

సామాజిక బాధ్యతలో భాగంగా వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, స్టెమ్ సెల్ డ్రైవ్‌లు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను APTA నిరంతరం నిర్వహిస్తోంది. APTA Medical Assistance Program (AMAP) ద్వారా ఆరోగ్య సేవలను మరింత విస్తృతంగా అందిస్తోంది. తెలుగు వ్యాపారవేత్తలు, ఉద్యోగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు APTA Business Forum ఏర్పాటైంది. వ్యాపార అవకాశాలు, పెట్టుబడులు, విజయగాథలు, నూతన ఆలోచనలపై చర్చలు నిర్వహిస్తూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వ్యాపారవర్గాలను అనుసంధానిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన "APTA Katalyst Global Business Conference" విశేష స్పందన పొందింది. అమెరికాకు కొత్తగా వచ్చే విద్యార్థులకు వసతి, విద్య, కెరీర్ మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేక Student Services కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. విదేశాల్లో అడుగుపెట్టే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారింది.

సేవే లక్ష్యంగా...విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, వ్యాపార ప్రోత్సాహం, సాంస్కృతిక పరిరక్షణ వంటి అనేక రంగాల్లో సేవలందిస్తూ APTA ప్రపంచ తెలుగు సమాజానికి ఒక ఆదర్శ సంస్థగా నిలుస్తోంది. "Empowering Telugu NRIs – Preserving Culture – Uplifting Communities" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ తెలుగు వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోంది. ప్రవాసాంధ్రుల ఐక్యతకు ప్రతీకగా, సేవా కార్యక్రమాలకు చిరునామాగా, తెలుగు సంస్కృతికి రాయబారిగా APTA తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది.

# అమరావతికి హరిత హారం






ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని అమరావతి సరికొత్త హంగులతో రూపుదిద్దుకుంటుంది. గ్రీన్ ఫీల్డ్ సిటీగా అభివృద్ధి పరచి అమరావతిని ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు అధికారులు విశేష కృషి చేస్తున్నారు. అమరావతి అనేది కేవలం పరిపాలన కేంద్రం మాత్రమే కాదు. అందరినీ ఆహ్లాద పరచే అత్యున్నత రాజధానిగా మారబోతుంది. ఇప్పటికే సీడ్ యాక్సెస్ రోడ్లకు ఇరువైపులా అమర్చిన రంగురంగుల పుష్పాలతో కూడిన మొక్కలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అమరావతికి హరిత హారంగా కనువిందు చేస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు CRDA అధికారులు, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. అమరావతిలోకి అడుగు పెట్టిన వెంటనే అందరిని ఈ రకరకాల మొక్కలు, పుష్పాలు ఆహ్లాదంతో ఆహ్వానం పలుకుతున్నాయి. విదేశాలనుంచి ప్రత్యేకంగా మొక్కలను తెప్పించి రోడ్లకు ఇరువైపులా నాటుతున్నారు. అమరావతిని కాలుష్య రహితంగా, పచ్చదనంతో నింపేందుకు హరిత ప్రణాళికను చేపట్టారు. అన్ని కాలాలకు అనుగుణంగా ఆహ్లాదాన్ని పంచే విధంగా ప్రత్యేకమైన మొక్కలను అభివృద్ధి పరుస్తున్నారు. ఈ మొక్కలు ఆధునిక అమరావతికి ప్రత్యేక శోభను చేకూరుస్తున్నాయి.



# బహ్రెయిన్ లో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో విశేష పాత్ర పోషిస్తున్న ప్రవాసాంధ్రులు



గల్ఫ్ దేశాలలో అత్యంత ప్రగతిశీల, బహుళ సంస్కృతుల సమ్మేళనంగా గుర్తింపు పొందిన బహ్రెయిన్, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ప్రవాసులను ఆదరిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతోంది. ఈ ప్రయాణంలో ప్రవాసాంధ్రులు సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో విశేష పాత్ర పోషిస్తూ ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. బహ్రెయిన్‌లో సుమారు 4.5 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా, వారిలో దాదాపు 40 వేల మంది తెలుగు ప్రజలే. తెలుగు కళా సమితి (TKS), బహ్రెయిన్ NRT సొసైటీ వంటి సంస్థల ఆధ్వర్యంలో తెలుగు సమాజం సమైక్యంగా ముందుకు సాగుతోంది. భారతీయ సంస్కృతిని కాపాడుతూ, స్థానిక సమాజంతో సత్సంబంధాలు పెంపొందించడంలో ఈ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సంక్రాంతి, ఉగాది, బతుకమ్మ, వినాయక చవితి, దసరా, దీపావళి వంటి పండుగలను ఘనంగా నిర్వహిస్తూ తెలుగు సంప్రదాయాలను విదేశీ నేలపై సజీవంగా ఉంచుతున్నారు. క్రిస్మస్, ఇఫ్తార్ సమావేశాలను కూడా నిర్వహిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో బహ్రెయిన్ పౌరులు, ఇతర దేశాల ప్రవాసులు కూడా పాల్గొనడం విశేషం.

నిర్మాణం, మౌలిక సదుపాయాలు, బ్యాంకింగ్, ఐటీ, ఆరోగ్యం, విద్య, తయారీ రంగాల్లో తెలుగు ప్రవాసులు విశేష సేవలందిస్తున్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో భారతీయ కార్మికుల పాత్ర కీలకమై ఉండగా, నైపుణ్యం కలిగిన తెలుగు నిపుణులు ఐటీ, ఫైనాన్స్, ఇంజినీరింగ్ రంగాల్లో తమ ప్రతిభను

చాటుతున్నారు. బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, సైబర్ సెక్యూరిటీ, ఇంజినీరింగ్ రంగాల్లో నిపుణులకు మంచి అవకాశాలు లభిస్తున్నాయి. సౌదీ అరేబియాతో అనుసంధానమైన కింగ్ ఫహద్ కాజ్‌వే ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా 'ఎకనామిక్ విజన్ 2030'తో బహ్రెయిన్ ఆర్థిక వ్యవస్థ మరింత వైవిధ్యభరితంగా మారుతోంది. ఫిన్‌టెక్, ఐటీ, ఆరోగ్యం, విద్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. తక్కువ పన్నులు, సులభ వ్యాపార విధానాలు, గల్ఫ్ దేశాలకు వ్యూహాత్మక అనుసంధానం వల్ల విదేశీ పెట్టుబడులు పెరుగుతున్నాయి.

## ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) సహకారంతో శ్రీ వేంకటేశ్వర కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కార్మిక సంక్షేమం, వివాద పరిష్కారం, అత్యవసర రిపాట్రియేషన్, బీమా సహాయం వంటి సేవల ద్వారా ప్రవాసులకు అండగా నిలుస్తున్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా 'లవ్ సిత్రా – లిట్టర్ ఫ్రీ' పేరుతో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ బహ్రెయిన్ పర్యావరణ పరిరక్షణకు తెలుగు యువత తోడ్పడుతోంది.



### ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ

# మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC)

### APNRT సొసైటీ 24/7 హెల్ప్‌లైన్ – జూన్ 2026 అప్డేట్




ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) యొక్క 24/7 హెల్ప్‌లైన్ సంస్థకు ముఖచిత్రంలా పనిచేస్తూ, సంవత్సరానికి 365 రోజులు, 24 గంటలు నిరంతరం అందుబాటులో ఉంటుంది. ఈ హెల్ప్‌లైన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులు (NRTs) యొక్క సమస్యలను పరిష్కరించడం, వారి అవసరాలను తీర్చడం, అవసరమైనప్పుడు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. సగటున ప్రతి నెల 2,500కు పైగా కాల్స్ అందుకుంటూ, CRM మరియు WhatsApp కాల్స్ సహా సేవలు అందిస్తోంది.

జూన్ 2026 నెలలో, NRTల అవసరాలను తీర్చడానికి మొత్తం 2,272 కాల్స్ హెల్ప్‌లైన్ సిబ్బంది అటెండ్ చేశారు.

**మొత్తం కాల్స్: 2366**
**ఇన్‌కమింగ్ కాల్స్: 898**
**అవుట్‌బౌండ్ కాల్స్ :450**
**వాట్సాప్ కాల్స్ : 1018**

MRC ఫిర్యాదులు (Grievances) –ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) హెల్ప్‌లైన్ ద్వారా ప్రతి నెల సగటున 25కు పైగా ఫిర్యాదులు అందుతుంటాయి. ఈ ఫిర్యాదులు ప్రధానంగా ఇబ్బందుల్లో ఉన్న NRT మైగ్రెంట్స్, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విభాగాలు, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన అధికారుల నుండి వస్తాయి. “MRC Grievances” అనేది APNRTS అందించే ఉచిత సేవ. ఇది ఇబ్బందుల్లో ఉన్న మైగ్రెంట్స్ మరియు వారి కుటుంబాలకు సహాయం చేయడానికి

రూపొందించబడింది.

## పరిష్కార విధానం

ఫిర్యాదు స్వభావాన్ని బట్టి మైగ్రెంట్ ఉన్న దేశంలోని భారత రాయబార కార్యాలయానికి (Embassy of India) అధికారిక లేఖ/ఈమెయిల్ పంపబడుతుంది. కేసు వివరాలు తెలియజేసి, ప్రస్తుత పరిస్థితి తెలుసుకొని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా వ్యక్తిని సురక్షితంగా భారతదేశానికి తిరిగి తీసుకురావడం (Repatriation) పై దృష్టి ఉంటుంది. జూన్ 2026 నెలలో మొత్తం 36 వివిధ MRC ఫిర్యాదులు అందాయి. వాటి ప్రస్తుత స్థితి (status) ప్రకారం తగిన చర్యలు కొనసాగుతున్నాయి. MRC ఫిర్యాదు సేవలు విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు మైగ్రెంట్స్‌కు ఒక అత్యంత కీలక సహాయక వ్యవస్థగా నిలుస్తున్నాయి.

## MRC ఫిర్యాదులు వివరాలు-జూన్ 2026:

**స్వదేశానికి పంపించడం (Repatriation) 19**

**మృతదేహాల రవాణా 16**

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) విదేశాల్లో మరణించిన మైగ్రెంట్ల మృతదేహాలను లేదా అత్యంత తీవ్ర అనారోగ్యంతో ఉన్న స్ట్రెచర్‌పై ప్రయాణించాల్సిన రోగులను విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం లేదా నివాస ప్రాంతానికి తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సేవను అందిస్తోంది. ఈ సేవ ద్వారా బాధిత కుటుంబాలకు అత్యవసర సమయంలో సహాయం అందిస్తూ, మృతదేహాలను గౌరవప్రదంగా ఇంటికి చేర్చే బాధ్యతను సంస్థ తీసుకుంటోంది. జూన్ 2026 నెలలో APNRTS మొత్తం 16 ఉచిత అంబులెన్స్ సేవలను అందించింది.

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవ ద్వారా విదేశాల్లో నివసించే తెలుగు ప్రవాసులు (NRTs) తమ సెలవుల్లో స్వదేశానికి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని పవిత్ర తీర్థక్షేత్రాలను దర్శించేందుకు ప్రత్యేక సహాయం అందించబడుతుంది. ఈ సేవలో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ 8 దేవాలయాలకు VIP దర్శనం సౌకర్యం మరియు వసతి ఏర్పాట్లు కల్పించబడుతున్నాయి. ఈ సేవ ద్వారా భక్తులు సౌకర్యవంతంగా మరియు ఆధ్యాత్మికంగా తమ యాత్రను పూర్తిచేసుకునేలా సహకారం అందుతోంది. జూన్ 2026 నెలలో మొత్తం 561 మంది NRTలు మరియు వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ దేవాలయాలలో, ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సహా, దర్శనాలు పొందారు. ఈ విధంగా APNRTS టెంపుల్ ట్రావెల్ సేవ ప్రవాస తెలుగు ప్రజలకు ఆధ్యాత్మిక అనుభూతిని మరింత సులభతరం చేస్తోంది.

APNRTS అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవల ద్వారా దర్శనం చేసుకున్న తెలుగు ప్రవాసులకు (NRTs), శ్రీ వేంకటేశ్వర స్వామివారి హుండీ నుండి తీసిన పవిత్ర నాణేలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ఆశీర్వదించి అందజేయడం జరుగుతోంది. ఈ పవిత్ర నాణేలను మీ శుభకార్యాలు, ప్రత్యేక సందర్భాలు మరియు ఆధ్యాత్మిక వేడుకలను మరింత మంగళమయంగా మార్చేందుకు APNRTS ప్రత్యేకంగా అందిస్తోంది. వివాహాలు, గృహప్రవేశాలు, పుట్టినరోజులు, నామకరణాలు మరియు ఇతర శుభ సందర్భాలలో భక్తి భావంతో, దైవ ఆశీస్సులతో ఈ పవిత్ర నాణేలను బహుమతిగా అందించండి.

విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులు అత్యవసర పరిస్థితుల్లో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా లేదా సహాయం అవసరమైనా, దయచేసి క్రింది నంబర్లను సంప్రదించవలసిందిగా కోరుతున్నాము: 0863-2340678, 8500027678.



# మంచు తెరల మధ్య మేల్కొనే గ్రామం...



మంచు తెరల మధ్య మేల్కొనే గ్రామం మన ఆంధ్రలోనే ఉందని మీకు తెలుసా ఆ మీరు విన్నది నిజమే. పచ్చని కొండలు, కాఫీ తోటలు, మేఘాల నడుమ ప్రకృతి అందాల సోయగం కనువిందు చేస్తుంటుంది. చిన్న గిరిజన గ్రామం నేడు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తూ ప్రముఖ హిల్ స్టేషన్‌గా మారింది. సముద్ర మట్టానికి సుమారు వెయ్యి మీటర్ల ఎత్తులో ఉండటం తో ప్రకృతి తో మమేకమై ఉందా అనిపిస్తూ ఉంటుంది. అదే మన ఉత్తరాంధ్రలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న లంబసింగి. దీనిని "ఆంధ్రప్రదేశ్ కాశ్మీర్" అనడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

## ప్రకృతి ఒడిలో మణిహారం

"ఒక్కసారి లంబసింగి వెళితే... మళ్లీ మళ్లీ వెళ్లాలనిపిస్తుంది." ఎందుకంటే తూర్పు కనుమల మధ్య కొలువుదీరిన లంబసింగి ఏడాది పొడవునా చల్లని వాతావరణంతో సందర్శకులను ఆకట్టుకుంటుంది. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీల సమీపానికి చేరుకోవడం, తెల్లవారుజామున గ్రామమంతా మంచు దుప్పటి కప్పుకున్నట్లు కనిపించడం ఇక్కడి ప్రత్యేకత. అందుకే దీనిని "కాశ్మీర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్"గా పిలుస్తారు. లంబసింగి పరిసర ప్రాంతాలు కాఫీ, మిరియాలు, స్ట్రాబెర్రీ తోటలకు ప్రసిద్ధి చెందాయి. కొండల మధ్య విస్తరించిన ఈ తోటలు పర్యాటకులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తాయి. ప్రకృతి సోయగాల నడుమ కాఫీ పరిమళాలు వెదజల్లే ఈ ప్రాంతం ఫోటోగ్రఫీ ప్రేమికులకు స్వర్గధామంగా నిలుస్తోంది. లంబసింగి చుట్టుపక్కల వంజంగి వ్యూపాయింట్, తాజంగి రిజర్వాయర్, జలపాతాలు, లోయలు, అటవీ ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఉదయం వేళల్లో కనిపించే మేఘాల సముద్రం, మంచు పొగమంచు దృశ్యాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తాయి. ప్రకృతి అందాలతో పాటు గిరిజన జీవన విధానం కూడా లంబసింగి ప్రత్యేకత. స్థానిక గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆహారపు అలవాట్లు ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. పర్యాటకులకు గిరిజన జీవన శైలిని పరిచయం చేసే హోమ్‌స్టేలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇటీవల నీతి ఆయోగ్ విడుదల చేసిన పర్యాటక నివేదికలో కూడా లంబసింగికి ప్రత్యేక స్థానం లభించింది. రాష్ట్రంలోని ప్రముఖ ప్రకృతి పర్యాటక కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతం, భవిష్యత్తులో అంతర్జాతీయ పర్యాటకులను కూడా ఆకర్షించే సామర్థ్యాన్ని కలిగి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రహదారులు, వసతి సదుపాయాలు, పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధితో లంబసింగి మరింత ప్రాచుర్యం పొందుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఈ ప్రాంతానికి మరిన్ని అవకాశాలు రానున్నాయి.


AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్రులకు
ప్రముఖ దేవాలయాల్లో
ప్రత్యేక దర్శనాల ఏర్పాటు
ఆంధ్రప్రదేశ్‌లోని ఈ 8 ప్రసిద్ధ దేవాలయాల దర్శన సేవలను
APNRTS ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చు
తిరుపతి
అన్నవరం
విజయవాడ కనకదుర్గ
ద్వారకా తిరుమల
శ్రీశైలం
కాణిపాకం వినాయక
శ్రీకాళహస్తి
సింహాచలం
ఇప్పుడే APNRTSలో
రిజిస్టర్ చేసుకోండి, మరిన్ని
వివరాలకు సంప్రదించండి
+91 8632340678
+91 8500027678
support@apnrts.com
www.apnrts.ap.gov.in

# ప్రవాసాంధ్రులారా:

## మీరు నివసిస్తున్న దేశ చట్టాలను తెలుసుకోండి – మీ భవిష్యత్తును రక్షించుకోండి

*"చట్టాన్ని తెలుసుకోవడం ఒక హక్కు మాత్రమే కాదు... విదేశాల్లో సురక్షితమైన జీవనానికి అది మొదటి మెట్టు."*



ప్రస్తుతం ఉపాధి, ఉన్నత విద్య, వ్యాపారం, కుటుంబ జీవితం వంటి అనేక కారణాలతో లక్షలాది మంది ఆంధ్రులు ప్రపంచంలోని వివిధ దేశాలకు వలస వెళ్తున్నారు. విదేశాల్లో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ, అక్కడి చట్టాలు, నిబంధనలు, సంస్కృతి గురించి సరైన అవగాహన లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మనం పుట్టిన గ్రామం, మన దేశం, మన కట్టుబాట్లు ఇవన్నీ ఇక్కడివరకే. మనం ఎక్కడ నివాసిస్తున్నామో అక్కడి చట్టాలను గౌరవించక తప్పదు. ప్రతి దేశానికి ప్రత్యేకమైన చట్టాలు ఉంటాయి. వాటిని గౌరవించడం ప్రతి ప్రవాసాంధ్రుడి బాధ్యత. ఒకప్పుడు విదేశాలకు వెళ్లడం కొద్దిమందికే పరిమితమైతే, నేడు ప్రతి గ్రామం నుంచి యువత అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, జపాన్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలకు

వెళ్తున్నారు. విదేశాల్లో మెరుగైన వేతనాలు, అత్యాధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానం, ఉన్నత జీవన ప్రమాణాలు వంటి ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ, అక్కడి చట్టాలు, నిబంధనలు, సంస్కృతి, సామాజిక విలువల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది అనుకోని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

విదేశాలకు వెళ్లే ముందు ఆ దేశంలోని ముఖ్యమైన చట్టాలు, స్థానిక సంస్కృతి, పౌరుల హక్కులు, వ్యక్తిగత బాధ్యతలు, అత్యవసర సేవల విధానం, పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ గురించి ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం. ప్రయాణానికి ముందు ఇంటర్నెట్‌లో అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్లు పరిశీలించడం, విశ్వవిద్యాలయాలు లేదా యజమానులు ఇచ్చే మార్గదర్శకాలను చదవడం, ఇప్పటికే అక్కడ నివసిస్తున్న బాధ్యతాయుతమైన వ్యక్తుల సలహాలు తీసుకోవడం ఎంతో ఉపయోగకరం.



## చట్టాలపై అవగాహన ఎందుకు అవసరం?

విదేశాల్లో చట్టాల ఉల్లంఘనతో భారీ జరిమానాలు, ఉద్యోగం కోల్పోవడం, వీసా రద్దు, జైలు శిక్ష లేదా దేశ బహిష్కరణ వంటి తీవ్రమైన పరిణామాలు ఎదురుకావచ్చు. వీసా నిబంధనలు మొదలుకొని ఉద్యోగ చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, పన్నుల చెల్లింపు, శిక్షలు, జరిమానాలు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండటం తప్పనిసరి. వీసా అనుమతించిన దాని ప్రకారమే మనం నడచుకుంటున్నామా? వీసా గడువు ఎంతవరకు ఉంది? వీసా రెన్యువల్ అప్లై చేశామా? ఇలాంటి విషయాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. చదువుకోవటానికి వెళ్లి అనుమతి లేని ఉద్యోగాలు చేయటం ప్రమాదకరం. ప్రతి దేశం వారి వారి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే చట్టాలు రూపొందిస్తుంది. దానిని అనుసరించే మనం నడుచుకోవాలి. ఉద్యోగ ఒప్పందాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకున్న తరువాతే అందులో చేరాలి. . కనీస వేతనం, పని గంటలు, సెలవులు, భద్రతా హక్కులు తెలుసుకొని, ఉద్యోగ నియమావళిని పాటించి తీరాలి. యజమానితో గొడవలు సరికాదు. జీతం నగదు రూపంలో కాకుండా చట్టబద్ధమైన విధానంలో పొందడం మంచిది. ఉద్యోగ ఒప్పందంపై సంతకం చేసే ముందు ప్రతి నిబంధనను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలి. కనీస వేతనం, పని గంటలు, అదనపు పని (ఓవర్‌టైమ్), సెలవులు, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, ఉద్యోగి హక్కులు, యజమాని బాధ్యతలు వంటి అంశాలను తెలుసుకోవాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగుల హక్కులకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అదే సమయంలో ఉద్యోగుల నుంచి క్రమశిక్షణ, సమయపాలన, నిజాయితీని కూడా ఆశిస్తారు. కార్యాలయ సమయాలను పాటించకపోవడం,

అనుమతి లేకుండా గైర్హాజరు కావడం, కంపెనీ గోప్య సమాచారం బయటకు చెప్పడం వంటి చర్యలు ఉద్యోగం కోల్పోయే పరిస్థితిని తీసుకురావచ్చు.

విద్యార్థి వీసాపై వెళ్లిన వ్యక్తి అనుమతించిన పని గంటలకు మించి ఉద్యోగం చేస్తే అది చట్ట ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. పర్యాటక వీసాతో వెళ్లి ఉద్యోగం చేయడం చాలా దేశాల్లో నేరం. అలాగే ఉద్యోగ వీసాపై ఒక సంస్థ కోసం అనుమతి తీసుకుని, మరో సంస్థలో పని చేయడం కూడా కొన్ని దేశాల్లో చట్టవిరుద్ధం.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ఈ విషయంలో కొన్ని దేశాల్లో కఠినమైన శిక్షలు అమల్లో ఉన్నాయి. కొన్ని దేశాల్లో నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఇతరుల మరణానికి కారణమైన వారికి కఠిన కారాగార శిక్షలు అమల్లో ఉన్నాయి. జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి దేశాల్లో అనవసరంగా హారన్ కొడితే జరిమానా విధించే అవకాశం ఉంది. అమెరికాలో పరిమితికి మించిన వేగంతో వాహనం నడిపినా, మద్యం సేవించి నడిపినా జరిమానా విధిస్తారు. ప్రవర్తనా నియమావళిని గౌరవించి తీరాలి.. మద్యం, పొగాకు, మాదకద్రవ్యాలపై ఉన్న చట్టాలను ఖచ్చితంగా పాటించాలి. సింగపూర్ పరిశుభ్రత విషయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, నమిలిన గమ్‌ను ఎక్కడ పడితే అక్కడ పారేయడం వంటి చర్యలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటారు. జపాన్‌లో ప్రజలు చట్ట భయంతో కాకుండా సామాజిక బాధ్యతతోనే పరిశుభ్రతను పాటిస్తారు.

చట్టాలను పాటించడం ఎంత ముఖ్యమో, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, మత విశ్వాసాలను గౌరవించడం కూడా అంతే ముఖ్యం. ఇది మీకు మంచి గుర్తింపును తీసుకురావడమే కాకుండా, సమాజంలో గౌరవాన్ని పెంచుతుంది. కొన్ని దేశాల్లో నివసిస్తున్న భారతీయులు ఇప్పటికే జాతి, మత విద్వేషాల కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న వార్తలను వింటున్నాం. సోషల్ మీడియా వినియోగంలో కూడా జాగ్రత్త వహించాల్సి ఉంది. కొన్నిదేశాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, తప్పుడు సమాచారం ప్రచారం, ఇతరుల గోప్యతకు భంగం కలిగించే చర్యలపై కఠినమైన చట్టాలు అమల్లో ఉంటాయి. సోషల్ మీడియాలో పోస్టులు చేసే ముందు బాధ్యతగా ఆలోచించాలి. భారతదేశంలో సరదాగా చేసిన వ్యాఖ్యగా భావించే అంశాన్ని, మరో దేశంలో ద్వేషపూరిత ప్రసంగంగా పరిగణించవచ్చు. అందువల్ల ఏదైనా పోస్టు, వీడియో, వ్యాఖ్య లేదా ఫోటోను పంచుకునే ముందు అది చట్టపరంగా, సామాజికంగా ఎలాంటి ప్రభావం చూపుతుందో ఆలోచించడం అవసరం.

మనం పుట్టిన గ్రామం, మన రాష్ట్రం, మన దేశం, మన సంప్రదాయాలు మన వ్యక్తిత్వానికి పునాది. అయితే మనం ఏ దేశంలో నివసిస్తున్నామో, ఆ దేశ చట్టాలు శాసనాలకు మనం తల వంచక తప్పదు. "చట్టం ముందు అందరూ సమానమే" అనే సూత్రాన్ని అభివృద్ధి చెందిన దేశాలు అత్యంత కఠినంగా అమలు చేస్తాయి. అక్కడ మీరు భారతీయులా, అమెరికన్లా, యూరోపియన్లా అనే తేడా ఉండదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన శిక్ష ఉంటుంది. అందువల్ల ప్రతి ప్రవాస భారతీయుడు తాను నివసించే దేశంలోని చట్టాలను గౌరవించడం ఒక బాధ్యత మాత్రమే కాదు, అది సురక్షితమైన జీవితం కోసం అందరూ ఆచరించవలసిన కర్తవ్యం.

ప్రతి దేశంలో మద్యం సేవించే కనీస వయస్సు, వినియోగ విధానం, మాదకద్రవ్యాలపై చట్టాలు వేర్వేరుగా ఉంటాయి. కొన్ని దేశాల్లో స్వల్ప పరిమాణంలో మాదకద్రవ్యాలు కలిగి ఉన్నా తీవ్రమైన శిక్షలు విధిస్తారు.

## భారతీయుల ప్రతిష్ఠ మన చేతుల్లోనే

విదేశాల్లో ఒక భారతీయుడు చేసిన మంచి పని మొత్తం భారతీయ సమాజానికి గౌరవాన్ని తెస్తుంది. అదే విధంగా కొద్దిమంది చేసిన చట్టవిరుద్ధ చర్యలు లక్షలాది మంది భారతీయుల ప్రతిష్ఠపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. అందుకే ప్రతి ప్రవాస భారతీయుడు తన వ్యక్తిగత బాధ్యతను మాత్రమే కాకుండా, దేశ ప్రతిష్ఠను, రాష్ట్ర ప్రతిష్టను కూడా దృష్టిలో ఉంచుకొని


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

ప్రవర్తించాలి.

### వీసా నిబంధనలు – అత్యంత ముఖ్యమైన బాధ్యత




వీసా అనుమతించిన పరిమితుల్లోనే ప్రతి ఒక్కరూ వ్యవహరించాలి. వీసా నిబంధనలు మారాయా? వంటి విషయాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. పాస్పోర్ట్, వీసా, ఉద్యోగ ఒప్పందం, బీమా పత్రాల ప్రతులను సురక్షితంగా ఉంచడంతోపాటు డిజిటల్ కాపీలను కూడా భద్రపరచుకోవాలి. మనమెంత నిజాయితీగా వ్యవహరించినా కొంతమంది చర్యలకు మోసపోయే అవకాశం ఉంది. మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. చట్టవిరుద్ధ మార్గాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారిని నమ్మకూడదు. అధికారిక అనుమతులు ఉన్న రిక్రూట్మెంట్ ఏజెన్సీల ద్వారానే వెళ్ళాలి. పూర్తిగా చదివిన తరువాతే పత్రాలపై సంతకం చేయాలి.

విదేశాలకు వెళ్లడం అంటే కేవలం ఉద్యోగం లేదా విద్యను పొందడం మాత్రమే కాదు. ఒక కొత్త చట్టవ్యవస్థ, కొత్త సంస్కృతి, కొత్త జీవన విధానానికి అనుగుణంగా మనల్ని మనం మార్చుకోవడం కూడా. మన హక్కులను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మన బాధ్యతలను నిర్వర్తించడం కూడా అంతే అవసరం. చట్టాలను గౌరవించడం వల్ల వ్యక్తిగత భద్రత, ఉద్యోగ స్థిరత్వం, సమాజంలో గౌరవం, దేశ ప్రతిష్ఠ అన్నీ కాపాడబడతాయి. ప్రతి ప్రవాస భారతీయుడు దేశ రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ వివరాలను ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి. అత్యవసర సేవల ఫోన్ నంబర్లను తెలుసుకొని భద్రపరచుకోవాలి.

### స్థానిక సంస్కృతిని గౌరవించండి

విదేశాలకు వెళ్లడం ఒక గొప్ప అవకాశం. అయితే విజయవంతమైన వలస జీవితం కేవలం మంచి ఉద్యోగంపైనే ఆధారపడదు. మీరు నివసించే దేశ చట్టాలను గౌరవించడం, నియమాలను పాటించడం, బాధ్యతాయుతమైన పౌరుడిగా ఉండడం కూడా అంతే ముఖ్యమైనవి. చట్టాలపై అవగాహన మీ హక్కులను కాపాడుతుంది, సమస్యల నుంచి దూరంగా ఉంచుతుంది, మీ భవిష్యత్తును సురక్షితంగా మారుస్తుంది. చట్టాలపై అవగాహన ఉన్నా లేకపోయినా అక్కడి ప్రభుత్వం విధించే శిక్షలకు , జరిమానాలకు ఎవరైనా తల వంచక తప్పదు.

“విదేశాల్లో విజయానికి మార్గం – చట్టాలను తెలుసుకోవడం, నియమాలను పాటించడం, గౌరవంతో జీవించడం”.

# సౌదీ అరేబియా చట్టాలు & శిక్షలు 2026

## » ప్రవాసులకు సౌదీ అరేబియాలో వర్తించే చట్టాలు మార్పు చేయబడ్డాయి



కొత్త నివాస గుర్తింపు కార్డు (Iqama) 2026: నుండి 5 సంవత్సరాల పాటు చెల్లుబాటు అయ్యే కొత్త Muqeem కార్డు అమల్లోకి వచ్చింది. గతంలో ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాల్సి వచ్చేది, ఇప్పుడు 5 సంవత్సరాలకు ఒకసారి సరిపోతుంది. దీనిలో భాగంగా వర్క్ వీసా పరిమితులు మార్పులు చేయబడ్డాయి. దీని ప్రకారం 2 సంవత్సరాల కంటే తక్కువగా ఉన్న కంపెనీలకు కేవలం 5 వర్క్ వీసాలు, 2 సంవత్సరాలకు పైగా ఉన్న కంపెనీలకు గరిష్టంగా 50 వర్క్ వీసాలు వరకు మంజులు చేయబడ్డాయి. వీసాలన్నీ Qiwa ప్లాట్‌ఫాం(online) ద్వారా మాత్రమే ప్రాసెస్ అవుతాయి. దీనిప్రకారం 60కి పైగా దేశాలకు ఆన్‌లైన్ E – Visa సదుపాయం కల్పించబడింది. . భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఈజిప్ట్ వంటి 14 దేశాలకు హజ్ సీజన్‌లో తాత్కాలిక ఆంక్షలు వర్తిస్తాయి.

Self–Deportation Plat form: చట్టవిరుద్ధంగా నివసిస్తున్న వ్యక్తులు ఇప్పుడు డిజిటల్‌గా దేశం విడిచిపెట్టే ప్రక్రియ పూర్తి చేయవచ్చు. అరెస్టు లేదా నిర్బంధం లేకుండా స్వచ్ఛందంగా వెళ్ళిపోవచ్చు.

Saudization / Nitaqat: Qiwa ప్లాట్‌ఫాంలో నమోదైన సౌదీ ఉద్యోగులు మాత్రమే Saudization లెక్కలో చేర్చబడతారు. నమోదు చేయకపోతే కంపెనీకి వలస సేవలు నిలిపివేస్తారు.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678



## వీసా గడువు మించినందుకు శిక్షలు (Overstay Penalties)

సౌదీ అరేబియా ప్రభుత్వం ఏప్రిల్ 27, 2026 న తాజాగా ప్రకటించిన శిక్షలు

| నేరం | శిక్ష |
|---|---|
| వీసా గడువు మించిన వ్యక్తి | SAR 50,000 జరిమానా (₹11 లక్షలు) + 6 నెలల జైలు + దేశం నుండి బహిష్కరణ |
| మొదటిసారి ఓవర్‌స్టే SAR 15,000 జరిమానా + బహిష్కరణ | |
| స్పాన్సర్ (Kafeel) నివేదించకపోతే | SAR 50,000 జరిమానా + 6 నెలల జైలు |
| విదేశీ స్పాన్సర్ అయినట్లయితే | శాశ్వత నిషేధంతో బహిష్కరణ |
| వీసా ఉల్లంఘనదారుకు ఆశ్రయం / ఉద్యోగం ఇస్తే | అదే శిక్ష వర్తిస్తుంది |

వీసా స్థితి తనిఖీకి Absher App వాడవచ్చు. ఉల్లంఘనదారులను 992 హెల్ప్‌లైన్ ద్వారా నివేదించవచ్చు.
నేరాలకు శిక్షలు – ఇస్లామిక్ షరియా చట్టం :సౌదీ అరేబియాలో నేరాలు మూడు రకాలుగా వర్గీకరించబడ్డాయి:

1.హుదూద్ శిక్షలు (Hudud — ఖురాన్‌లో నిర్దేశించబడినవి) :ఇవి నిర్ణీతమైన శిక్షలు — మార్చడానికి వీలులేదు.

| నేరం | శిక్ష |
|---|---|
| దొంగతనం | కుడి చేయి నరికివేత (నిర్దిష్ట విలువ దాటితే) |
| వ్యభిచారం (వివాహితులకు) | రాళ్ళతో చంపుట (Stoning) |
| వ్యభిచారం (అవివాహితులకు) | 100 కొరడా దెబ్బలు |
| మద్యపానం | 40 నుండి 80 కొరడా దెబ్బలు |
| రహదారి దోపిడీ | మరణ శిక్ష లేదా అవయవ ఛేదనం |

2. కిసాస్ శిక్షలు (Qisas–ప్రతీకారం) : హత్యకు మరణ శిక్ష విధించబడుతుంది. అయితే బాధిత కుటుంబం క్షమించినట్లయితే శిక్ష మారవచ్చు. అప్పుడు దియా ( Blood Money) చెల్లించాల్సి ఉంటుంది. అనుకోకుండా హత్య జరిగినా —— జైలు శిక్ష + దియా (Blood money)విధిస్తారు.

3. తజీర్ శిక్షలు (Ta'zir – న్యాయాధీశుల విచక్షణ శిక్షలు): జడ్జి నిర్ణయించే శిక్షలు —— ఈ నేరాలకు వర్తిస్తాయి:
అవినీతి / లంచం,సైబర్ నేరాలు, మోసం / అపకీర్తి (Defamation)అనధికారిక శ్రమ / వ్యాపారం
శిక్షలు: జరిమానా, జైలు, కొరడా దెబ్బలు లేదా ట్రావెల్ బ్యాన్.

## మాదకద్రవ్యాలు - అత్యంత తీవ్రమైన నేరం

సౌదీ అరేబియాలో మాదకద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమైన నేరం.
మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు (Smuggling) మరణ శిక్ష విధిస్తారు.
2023లో మొదలైన "మాదకద్రవ్యాలపై యుద్ధం" (War on Drugs) తర్వాత అమలు వేగంగా పెరిగింది.
2024లో మాత్రమే 117 మంది మాదకద్రవ్యాల నేరాలకు మరణ శిక్ష అనుభవించారు.
మరణ శిక్ష పొందినవారిలో విదేశీయులు అధికంగా ఉన్నారు.
హాష్షిష్ (Hashish) తీసుకురావడమే మరణ శిక్షకు దారితీస్తుంది.

## ముఖ్యమైన జాగ్రత్తలు - ప్రవాసాంధ్రులకు(Saudi Arabia)

| చేయాల్సినవి | చేయకూడనవి |
|---|---|
| Absher App లో వీసా స్థితి తనిఖీ చేయండి | వీసా గడువు మించనివ్వకండి |
| స్పాన్సర్‌కు సకాలంలో నివేదించండి | మద్యపానం చేయకండి |
| Iqama (రెసిడెన్సీ) సకాలంలో పునరుద్ధరించండి | ఏ మాదకద్రవ్యాలూ తీసుకోకండి |
| చట్టబద్ధంగా ఉద్యోగం చేయండి | ఉల్లంఘనదారులకు ఆశ్రయం ఇవ్వకండి |
| స్వచ్ఛంద నిష్క్రమణ ప్లాట్‌ఫాం వినియోగించండి | నేరస్తులకు రవాణా సహాయం చేయకండి |



# తెలుగు కవిత్వ వైభవానికి చిరునామా.. శ్రీనాథుడు

కవిత్వం కేవలం పదాల సమాహారం కాదు; భావాలకు రూపం ఇచ్చే కళ. ఆ కళలో కవిసార్వభౌముడు శ్రీనాథుడు అపూర్వుడు. తెలుగు సాహిత్య చరిత్రలో కవిత్రయం తర్వాత అత్యంత ప్రభావం చూపిన మహాకవులలో కవిసార్వభౌముడు శ్రీనాథుడు ఒకరు. తన అసమాన కవితా ప్రతిభతో, అలంకార ప్రియమైన రచనా శైలితో, తెలుగు భాషకు అపూర్వమైన గౌరవాన్ని తీసుకొచ్చిన మహనీయుడు ఆయన. తెలుగు సాహిత్యానికి స్వర్ణయుగాన్ని తీసుకువచ్చిన కవిగా శ్రీనాథుడు చిరస్థాయిగా గుర్తుండిపోతారు. 14వ శతాబ్దంలో జన్మించిన శ్రీనాథుడు అనేక రాజుల ఆస్థానాలలో ఆస్థాన కవిగా సేవలందించారు. ఆయన కవిత్వం పాండిత్యంతో పాటు ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఉండేది. సంస్కృత సాహిత్యంలోని గొప్ప భావాలను తెలుగు భాషలో అందంగా ఆవిష్కరించి సాహిత్య ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.శ్రీనాథుడు రచించిన శృంగార నైషధము, హరవిలాసము, కాశీఖండము, భీమేశ్వర పురాణము, పల్నాటి వీరచరిత్ర వంటి గ్రంథాలు తెలుగు సాహిత్య సంపదలో అమూల్య రత్నాలుగా నిలిచాయి. ముఖ్యంగా శృంగార నైషధము ఆయన కవితా వైభవానికి అద్దం పట్టే అద్భుత కావ్యంగా ప్రసిద్ధి చెందింది.అలంకార శైలి, ప్రకృతి వర్ణనలు, భావగాంభీర్యం, పదసౌందర్యం ఆయన రచనల ప్రధాన లక్షణాలు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని, భావ వ్యక్తీకరణ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన కవిగా శ్రీనాథుడు చిరస్మరణీయుడు.నేటికీ ఆయన రచనలు తెలుగు సాహిత్య విద్యార్థులకు, పరిశోధకులకు, సాహిత్యాభిమానులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. తెలుగు సాహిత్య వైభవాన్ని భావితరాలకు అందించిన మహాకవిగా శ్రీనాథుని సేవలు చిరకాలం గుర్తుండిపోతాయి.

శ్రీనాథుని 'హరవిలాసం' లోని శిరియాళి (చిఱుతొండ నంబి) కథలో శివభక్తి పరాకాష్ఠను చాటే ప్రసిద్ధ పద్యం ఉంది.

కఱకంఠుఁ డిచ్చిన కమలాక్షి! నీకును గఱకంఠుఁ డిచ్చిన కమలజుండు గఱకంఠుఁ డిచ్చిన కమనీయ భోగంబు లెఱుఁగవే శివభక్తి యుడుగు మనుచు..."

దీని భావసారం శివుడు ఒక జంగమదేవర రూపంలో చిఱుతొండని ఇంటికి వచ్చి, తన భోజనం కోసం వారి కుమారుడిని బలి ఇవ్వాలని కోరతాడు. అప్పుడు ఆ తల్లి పుత్రశోకంతో పరితపిస్తుండగా, భర్తయైన చిఱుతొండడు ఆమెను ఓదారుస్తూ ఈ పద్యం చెప్తాడు. "ఓ కమలాక్షీ మనకు లభించిన సంపదలు, సంతానం, భోగభాగ్యాలు అన్నీ ఆ కఱకంఠుఁడు (కంఠంలో నల్లని విషం కలవాడు – పరమశివుడు) ప్రసాదించినవే. అటువంటి భోగాలను అనుభవించిన మనం, ఆపద వచ్చినంత మాత్రాన శివభక్తిని వీడటం తగునా? శివుని భక్తిని ఎప్పుడూ వదులుకోవద్దు" అని తన భార్యకు శివభక్తి యొక్క గొప్పతనాన్ని, ధైర్యాన్ని నూరిపోస్తాడు.


NRT
శుభ కార్యాలకు
॥ శ్రీవారి పవిత్ర నాణేలు ॥
APNRTS శ్రీ వారి హుండీ నుంచి వచ్చిన పవిత్ర నాణేలను ప్రవాసాంధ్రులకు అందిస్తోంది.
ఈరోజే పవిత్ర నాణేలను కొనుగోలు చేసి మీ శుభ సందర్భాల్లో ఉపయోగించండి.
శిశు జననం | విద్య | వివాహాలు | నూతన వ్యాపారం | గృహప్రవేశం
కిట్లు
రూ. 1000
రూ. 2000
పవిత్ర నాణేలను తిరుమల లేదా APNRTS ఆఫీస్ (తాడేపల్లి)లో పొందవచ్చు
24/7 హెల్ప్ లైన్
ఇప్పుడే APNRTSలో నమోదు చేసుకోండి. మరిన్ని వివరాలకు సంప్రదించండి
+91 8632340678
+91 8500027678
support@apnrts.com
www.apnrts.ap.gov.in

# ధర్మ రక్షణ, సత్యం కోసం ప్రాణాలనైనా అర్పించాలనే ఉన్నతమైన సందేశాన్ని ఇచ్చే 'మొహర్రం'

మొహర్రం ముస్లిం సమాజం జరుపుకొనే ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటి. ఈ పండుగ ఇమామ్ హుస్సేన్ త్యాగానికి ప్రతీక. 1400 సంవత్సరాల క్రితం ఇస్లామిక్ ప్రవక్త మహమ్మద్ మనవడైన ఇమామ్ హుస్సేన్, అతని కుటుంబ సభ్యులు ఇరాక్‌లోని కర్బలా యుద్ధంలో అన్యాయాన్ని ఎదిరించి, తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి వీరమరణాన్ని, త్యాగాన్ని గుర్తుచేసుకుంటూ ముస్లింలు ఈ మాసంలో ప్రార్థనలు చేస్తారు ముస్లింలలో ప్రధాన వర్గమైన షియా ముస్లింలు ఈ పది రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ, నల్లని దుస్తులు ధరించి, ఊరేగింపులలో పాల్గొని తమ దుఃఖాన్ని, సంతాపం వ్యక్తం చేస్తారు. సున్నీ ముస్లింలు ఈ మాసంలోని పదవ రోజును (ఆషూరా) పవిత్రమైన రోజుగా భావించి ఉపవాసాలు పాటిస్తారు. భారతదేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కులమతాలకు అతీతంగా అందరూ దీనిని పీర్ల పండుగ (పంజా ప్రతిమలను పూజిస్తూ) జరుపుకుంటారు. ఇది చంద్రుడి కదలికలను బట్టి నిర్ణయించే ఇస్లామిక్ లూనార్ క్యాలెండర్ ప్రకారం వస్తుంది. ప్రతి సంవత్సరం గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం తేదీలు మారుతుంటాయి. ఈ పండుగను ముస్లిం సోదరులు జూన్ 26 తేదిన ఆనందంగా జరుపుకున్నారు.

## తెలుగు గడ్డపై 'పీర్ల పండుగ'.. హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతీక

విశ్వవ్యాప్తంగా మొహర్రం ఒక రకంగా జరిగితే.. మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మాత్రం ముస్లిం సోదరులు విలక్షణంగా జరుపుకున్నారు. ఇక్కడ దీనిని 'పీర్ల పండుగ'గా పిలుస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో కులమతాల పట్టింపులు లేకుండా, ముస్లింల కంటే హిందువులే ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం విశేషం.

* **పీర్ల చావడి:** గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'పీర్ల చావడి' లేదా 'ఆషుర్ఖానా'లలో అమరవీరుల హస్తాకృతులను (పీర్లను) ప్రతిష్ఠిస్తారు.




* **హుస్సేన్ సాయెబ్ కొలువు:** హిందువులు పీర్లను తమ ఇంటి దేవుడిగా భావించి, ముడుపులు కడతారు. పీర్ల చావడి చుట్టూ 'ధులాల' పాటలు పాడుతూ రౌండ్లుగా తిరుగుతారు. సంతానం లేనివారు మొక్కుకుంటే పిల్లలు పుడతారని నమ్మి.. తమ పిల్లలకు హసన్, హుస్సేన్, పీరయ్య, పీరు సాహెబ్ అని పేర్లు పెట్టుకుంటారు.

## నిప్పుల గుండాలు.. షర్బత్‌ల పంపిణీ

మొహర్రం ఆచారాల్లో నిప్పుల గుండం తొక్కడం ఒక ప్రధాన ఘట్టం. పీర్ల చావడి ముందు పెద్ద ఎత్తున కట్టెలను కాల్చి నిప్పుల గుండం (అగ్ని గుండం) తయారు చేస్తారు. భక్తులు భక్తి పరవశంతో 'యా హుస్సేన్' అంటూ ఆ నిప్పులపై నడుస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటారు. కర్బలా యుద్ధంలో ఇమామ్ హుస్సేన్ సైన్యానికి నీరు కూడా దక్కకుండా శత్రువులు అల్లాడించారు. ఆ దాహాన్ని స్మరిస్తూ.. మొహర్రం రోజుల్లో బాటసారులకు, భక్తులకు చల్లని 'షర్బత్' (తీపి పానీయం) పంపిణీ చేసి పుణ్యం దక్కించుకుంటారు.

బాహ్య సౌందర్యం కంటే.. అంతఃశుద్ధి, ధర్మ రక్షణ, సత్యం కోసం ప్రాణాలనైనా అర్పించాలనే ఉన్నతమైన సందేశాన్ని మొహర్రం మానవాళికి అందిస్తోంది.

# ప్రవాస తెలుగు ప్రతిభ..
# రాష్ట్ర ప్రగతికి బాట




భారతదేశంలోని చాలా రాష్ట్రాలకు ప్రవాస భారతీయులు ఉన్నప్పటికీ, సంపద, ప్రభావం, వృత్తి నైపుణ్యం, స్వస్థలంపై మమకారం అనే నాలుగు అంశాల సమ్మేళనంతో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రవాస సమాజం ఆంధ్రప్రదేశ్‌దే. ప్రపంచంలోని 128 కంటే ఎక్కువ దేశాలలో విస్తరించి ఉన్న ప్రవాస తెలుగు ప్రజలు (ఎన్ఆర్‌టిలు) ఆధునిక కాలంలో అత్యంత విజయవంతమైన వలస సమాజాలలో ఒకటిగా నిలిచారు.

అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో సాంకేతిక రంగ నిపుణులుగా, వాల్ స్ట్రీట్‌లో ఆర్థిక రంగ నాయకులుగా, దుబాయ్‌లో వ్యాపారవేత్తలుగా, ఆస్ట్రేలియాలో పరిశోధకులుగా, ఆగ్నేయాసియా దేశాలలో పారిశ్రామికవేత్తలుగా తెలుగు ప్రజలు విశేష కీర్తిని సంపాదించారు. తమ కృషి, ప్రతిభ, పట్టుదలతో ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందారు.అయితే నేడు ఆంధ్రప్రదేశ్ ముందు ఉన్న ప్రధాన ప్రశ్న తెలుగు ప్రజలు విదేశాలలో ఎంత విజయవంతమయ్యారన్నది కాదు. ఆ విజయాన్ని రాష్ట్రాభివృద్ధికి ఎలా మలుచుకోవాలన్నదే అసలు సవాలు. విదేశాలలో సంపాదించిన అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులు, ప్రపంచ స్థాయి నైపుణ్యాలను స్వరాష్ట్ర అభివృద్ధికి వినియోగించగలిగితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొత్త దిశలో సాగుతుంది. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పారిశ్రామిక రంగం, స్టార్టప్‌లు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం వంటి అనేక రంగాలలో ప్రవాస తెలుగువారి భాగస్వామ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుంది. పెట్టుబడులు మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి ఆలోచనలు, వినూత్న సాంకేతికతలు, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను కూడా వారు తీసుకురాగలరు.

ప్రస్తుతం ప్రపంచం "డయాస్పోరా ఆధారిత అభివృద్ధి" వైపు అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రవాస తెలుగువారు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావడం ద్వారా గ్రామాల నుంచి నగరాల వరకు మార్పును తీసుకురాగలరు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రవాస సంఘాలు సమన్వయంతో పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది.ప్రపంచవ్యాప్తంగా విజయపథంలో దూసుకుపోతున్న తెలుగు ప్రజల శక్తిని రాష్ట్రాభివృద్ధికి అనుసంధానం చేయగలిగితే, "విదేశాల్లో విజయం – స్వదేశంలో అభివృద్ధి" అనే లక్ష్యం సాకారం అవుతుంది. గ్లోబల్ తెలుగువారి భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మరింత సుసంపన్నంగా, సుస్థిరంగా రూపుదిద్దుకునే అవకాశం ఉంది.సంఖ్యలే అవకాశాల విస్తృతిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అమెరికాలో సుమారు 12 లక్షల మంది తెలుగు మూలాల ప్రజలు, మలేషియాలో దాదాపు 5 లక్షల మంది తెలుగువారు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 4 లక్షలకు పైగా తెలుగు ప్రవాసులు నివసిస్తున్నారు. వీరితో పాటు యూరప్, ఆఫ్రికా, ఓషియానియా, ఆసియా ఖండాల్లో విస్తరించి ఉన్న తెలుగు సమాజం అపారమైన ఆర్థిక, మేధో సంపదకు నిలయంగా ఉంది.

ప్రవాస తెలుగువారు సాధారణ పెట్టుబడిదారులు మాత్రమే కాదు. వారు కేవలం ఆర్థిక వనరులను మాత్రమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు చేరువయ్యే అవకాశాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ నైపుణ్యాలు, పరిశోధనా నెట్‌వర్క్‌లు, ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థలు మరియు అంతర్జాతీయ ఉత్తమ విధానాలను కూడా తీసుకువస్తారు.నేడు సహజ వనరుల కంటే జ్ఞానం, నైపుణ్యం, సాంకేతికతలే అభివృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా మారుతున్న తరుణంలో, ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా స్థిరపడిన ప్రవాస తెలుగు సమాజం ఆంధ్రప్రదేశ్‌కు అపూర్వమైన వ్యూహాత్మక ఆస్తిగా నిలుస్తోంది. ఇలాంటి మానవ వనరుల శక్తిని సృష్టించుకోవడానికి అనేక దేశాలు దశాబ్దాల పాటు కృషి చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌కు ఈ గొప్ప సంపద ఇప్పటికే అందుబాటులో ఉండటం విశేషం.

ఈ వాస్తవాన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవాస తెలుగువారితో బలమైన అనుసంధానాన్ని ఏర్పరచేందుకు పలు సంస్థాగత చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) స్థాపన, ప్రత్యేక ఎన్ఆర్ఐ సేవా విభాగాల ఏర్పాటు, 128 దేశాలకు విస్తరించిన గ్లోబల్ అవుట్‌రీచ్ నెట్‌వర్క్, అలాగే వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ₹50 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు ఈ దిశగా ప్రభుత్వం తీసుకున్న దూరదృష్టి గల నిర్ణయాలకు నిదర్శనం. ప్రవాస తెలుగువారు కేవలం ఉద్యోగాలు చేసే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఈ ఆలోచన ప్రవాసులను సాధారణ సహకార దాతల స్థాయి నుంచి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రత్యక్ష భాగస్వాములుగా మలచాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది.

ప్రవాసులతో విజయవంతమైన అనుసంధానం అనేది అప్పుడప్పుడు నిర్వహించే కార్యక్రమాల ఫలితం కాదు; అది బలమైన సంస్థాగత వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. అది కేవలం ప్రతీకాత్మక చర్యలతో సాధ్యమయ్యేది కాదు; సమగ్ర విధానాలు, నిరంతర సంభాషణ, పారదర్శక సేవలు, విశ్వాసాన్ని పెంపొందించే వ్యవస్థల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్ కూడా గ్లోబల్ తెలుగు సమాజం శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే, భావోద్వేగ అనుబంధాన్ని బలమైన సంస్థాగత భాగస్వామ్యంగా మలచే దిశగా అడుగులు వేయాలి. ఎందుకంటే ప్రవాసులతో సంబంధాలు ఒక కార్యక్రమంతో కాదు, ఒక వ్యవస్థతో బలపడతాయి; ఒక సమావేశంతో కాదు, నిరంతర విశ్వాసంతో నిలబడతాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రవాస తెలుగు విధానాల తదుపరి దశ విశ్వసనీయత, పారదర్శకత, వేగవంతమైన స్పందన

అనే మూడు ప్రధాన స్తంభాలపై నిర్మితమవ్వాలి. భూ రికార్డుల సంస్కరణలు, స్వతంత్ర ఆడిట్లు, రికార్డుల్లో మార్పులు జరిగినప్పుడు ఆటోమేటిక్ నోటిఫికేషన్ వ్యవస్థలు, ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార పోర్టల్లు, వారానికొకసారి ఎన్ఆర్ఐ ప్రత్యేక విచారణ వేదికలు, జిల్లా స్థాయిలో సహాయ కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు కేవలం పరిపాలనా సౌకర్యాలు మాత్రమే కావు; అవి ప్రవాసుల విశ్వాసాన్ని బలోపేతం చేసే వ్యూహాత్మక అవసరాలు.అదే సమయంలో పెట్టుబడుల విషయంలో నిజమైన "సింగిల్ విండో" వ్యవస్థను రూపొందించడం కూడా అత్యంత కీలకం. అనుమతులు, క్లియరెన్సులు, నియంత్రణ నిబంధనలు, ప్రభుత్వ శాఖలతో సమన్వయం వంటి అన్ని ప్రక్రియలు ఒకే వేదికపై సులభంగా, వేగంగా పూర్తయ్యేలా వ్యవస్థ ఉండాలి. పెట్టుబడిదారులు అనేక శాఖల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకమైన మరియు సమయపాలనతో కూడిన సేవలను పొందగలగాలి. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలలో సమర్థవంతమైన వ్యవస్థలకు అలవాటు పడిన గ్లోబల్ తెలుగు పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను కేవలం ప్రకటనలు లేదా హామీల ఆధారంగా అంచనా వేయరు. ప్రభుత్వం చెప్పిన మాటలు ఎంత సులభంగా, ఎంత వేగంగా ఆచరణలోకి వస్తున్నాయో, తమ పెట్టుబడులు మరియు ప్రాజెక్టులు ఎంత సమర్థవంతంగా ముందుకు సాగుతున్నాయో ఆధారంగానే వారు రాష్ట్ర పెట్టుబడి వాతావరణాన్ని అంచనా వేస్తారు.

ప్రవాసులతో అనుసంధాన భవిష్యత్తు కేవలం ఆర్థిక పెట్టుబడులను సమీకరించడంలో కాదు; వారి మేధో సంపత్తిని రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకోవడంలో ఉంది. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు నిపుణుల ప్రతిభ, అనుభవం, నైపుణ్యాలను గుర్తించి అనుసంధానం చేసే సమగ్ర "గ్లోబల్ తెలుగు టాలెంట్ గ్రిడ్"ను రూపొందించాల్సిన అవసరం ఉంది.ఈ వేదిక ద్వారా వివిధ రంగాలలో ఉన్న తెలుగు నిపుణులను రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు, ప్రభుత్వ పరిపాలనా కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులతో అనుసంధానం చేయవచ్చు. దీంతో ప్రపంచ స్థాయి జ్ఞానం, అనుభవం నేరుగా రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే అవకాశం ఉంటుంది.

అంతిమంగా, ప్రవాస తెలుగు సమాజం కథ కేవలం వలసల కథ కాదు; అది ఎన్నడూ తెగిపోని అనుబంధం కథ. ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న కోట్లాది మంది తెలుగువారు ఆంధ్రప్రదేశ్‌ను దూరం నుంచి గమనించే బాహ్య భాగస్వాములు కాదు. వారు ఈ రాష్ట్రం యొక్క విస్తరించిన రూపం. జ్ఞాపకాలు, భాష, సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలతో అనుసంధానమైన ప్రపంచ తెలుగు కుటుంబంలో వారు అంతర్భాగం.

ఆ దిశగా రాష్ట్రం విజయవంతమైతే, అది కేవలం విదేశీ పెట్టుబడులను మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న ప్రతిభ, అనుభవం, ప్రభావం, ఆవిష్కరణలు, సత్సంకల్పాల మహా నెట్‌వర్క్‌ను కూడా సొంతం చేసుకుంటుంది. అలాంటి శక్తి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పోటీతత్వం కలిగిన ఆధునిక సమాజంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

నిజానికి రాష్ట్ర భవిష్యత్తు ఒక కీలకమైన అంశంపై ఆధారపడి ఉండవచ్చు. ప్రవాసుల హృదయాల్లో ఉన్న స్వస్థల మమకారాన్ని అభివృద్ధి శక్తిగా మలచగలమా? ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న తెలుగు సమాజాన్ని రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యమైన సమన్వయ శక్తిగా తీర్చిదిద్దగలమా? ఈ ప్రశ్నలకు సమాధానం దొరికిన రోజే గ్లోబల్ తెలుగు శక్తి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గాథలో కొత్త స్వర్ణయుగానికి నాంది పలుకుతుంది.

ప్రపంచమంతా విస్తరించిన తెలుగు ప్రతిభ... స్వరాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్కటైతే, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అపరిమిత అవకాశాలతో వెలుగొందుతుంది.

Dr.Arja Srikanth,
Commissioner,
AP Bhavan,




N₹T
AP Non Resident Telugu Society
AP NRIs
మీ స్థానిక సమాచారాన్ని, అనుభవాలను
ప్రపంచ తెలుగు వారితో పంచుకోండి
మీ ప్రాంతంలోని
తెలుగు సంఘాల కార్యక్రమాలు
సామాజిక & సాంస్కృతిక విశేషాలు
ఉద్యోగ అవకాశాలు
పర్యాటక ఆకర్షణలు
మీరు నివసిస్తున్న దేశంలోని విధివిధానాలు
వివరాలను APNRTS కి
Mail ద్వారా పంపండి
Connect
Share
Inspire
APNRTS
E-MAGAZINE
మీ సమాచారం ప్రపంచ తెలుగు వారికి చేరేలా
APNRTS E-Magazineలో మీ పేరు, ఫొటోతో ప్రచురించబడతాయి.
+91 8632340678
+91 8500027678
info@apnrts.com
www.apnrts.ap.gov.in

# పరస్పరత్వంతో..
# ఆనందమయ జీవనం



"నాకు ఇతరులతో పనిలేదు. ఎవరేమనుకుంటే నాకేంటి ? నేనిలాగే ముక్కుసూటిగా వ్యవహరిస్తాను" అని చెప్పే వారిని సమాజంలో తరచుగా చూస్తుంటాం. ఇలాంటి మాటలు వినడానికి ఆత్మవిశ్వాసంగా అనిపించినా, వాటి వెనుక సమాజం పట్ల బాధ్యతారాహిత్యం, పరస్పర సంబంధాల విలువను గుర్తించలేని స్వభావం దాగి ఉంది. అందుకే ఇలాంటి వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. సమాజానికి వీరి వల్ల పెద్దగా మేలు జరగకపోగా, అనేక సందర్భాల్లో ఇతరులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది.

మనిషి సంఘజీవి. అతను ఒంటరిగా జీవించడానికి ప్రకృతి అవకాశం ఇవ్వలేదు. "నా అన్నం నేను వండుకొని తింటున్నాను. ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం నాకేముంది?" అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. కానీ కొద్దిగా లోతుగా ఆలోచిస్తే ఆ ప్రశ్నలోని లోపం స్పష్టమవుతుంది. అతను తినే బియ్యాన్ని రైతు పండించాడు. వంటకు ఉపయోగించే పాత్రలను కార్మికులు తయారు చేశారు. గ్యాస్, విద్యుత్, నీరు వంటి సౌకర్యాలను అనేక మంది శ్రమించి అందించారు. అంటే అతను తన అన్నం తింటున్నా, ఆ అన్నం వెనుక వందలాది మంది కృషి దాగి ఉంది.

నిజానికి ఈ ప్రపంచంలో ఎవరి జుట్టు వారు కత్తిరించుకుంటూ, ఎవరి బట్టలు వారు కుట్టుకుంటూ, ఎవరి ఆహారం వారు పండించుకుంటూ పూర్తిగా స్వతంత్రంగా జీవించే పరిస్థితి లేదు. ప్రతి వ్యక్తి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అనేకమందిపై ఆధారపడి ఉంటాడు. వైద్యుడు రైతుపై ఆధారపడతాడు. రైతు ఉపాధ్యాయుడిపై ఆధారపడతాడు. ఉపాధ్యాయుడు కార్మికుడిపై ఆధారపడతాడు. ఈ పరస్పర సహకారమే సమాజాన్ని ముందుకు నడిపిస్తుంది.

ఈ సూత్రం కేవలం మానవ సమాజానికే పరిమితం కాదు. ప్రకృతి మొత్తం కూడా పరస్పర ఆధారితత్వం అనే నియమంపైనే నడుస్తోంది. సూర్యుడు, చంద్రుడు, భూమి

మరియు ఇతర గ్రహాలు నిర్దిష్ట కక్ష్యల్లో క్రమబద్ధంగా పరిభ్రమిస్తున్నాయి. వాటి మధ్య ఉన్న ఆకర్షణ శక్తులు, సమతుల్యత వల్లే ఈ వ్యవస్థ నిలకడగా కొనసాగుతోంది. ఒక గ్రహం తన ఇష్టానుసారం ప్రవర్తిస్తే విశ్వ క్రమమే దెబ్బతింటుంది.

అదేవిధంగా సముద్రంలోని నీరు ఆవిరై మేఘాలుగా మారుతుంది. ఆ మేఘాలు వర్షరూపంలో భూమిపై కురుస్తాయి. వర్షం లేకపోతే పంటలు పండవు, జీవనం సాగదు. ఈ విధంగా ప్రకృతి ప్రతి అంశాన్ని మరొక అంశంతో అనుసంధానించి ఉంచింది. ఒకటి లేకపోతే మరొకటి ఉండలేని విధంగా అద్భుతమైన వ్యవస్థను నిర్మించింది.

కాబట్టి "నాకు ఎవరితో పనిలేదు" అనే భావన అవివేకపూరితమైనది. మనిషి ఎంత ప్రతిభావంతుడైనా, ఎంత ధనవంతుడైనా, ఎంత స్వతంత్రుడిగా భావించినా సమాజం లేకుండా అతని ఉనికి అసాధ్యం. పరస్పర గౌరవం, సహకారం, కృతజ్ఞత, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకున్నప్పుడే వ్యక్తి సంపూర్ణతను పొందగలడు. సుఖవంతమైన జీవనాన్ని కొనసాగించగలడు.

భారతీయ సంస్కృతిలో "నాకు ఇతరులతో పనిలేదు" అనే భావనకు స్థానం లేదు. మన సంప్రదాయాలు, ఆచారాలు, తాత్విక భావనలు అన్నీ వ్యక్తిని సమాజంతో అనుసంధానించే విధంగానే రూపుదిద్దుకున్నాయి. భారతీయ ఆలోచనా విధానమే "లోకా సమస్తా సుఖినోభవంతు " అనే మంత్రంలోనే దాగి ఉంది. భారతీయతత్వంలో వ్యక్తి శ్రేయస్సు సమాజ శ్రేయస్సు అనేవి వేరు వేరు కావు.

మన పురాతన వేదాలు, ఉపనిషత్తులు "వసుధైవ కుటుంబకం" అనే మహత్తర సూత్రాన్ని ప్రపంచానికి అందించాయి. ఈ భూమి మొత్తం ఒక కుటుంబమనే భావన. కుటుంబంలో ఒక సభ్యుడు కష్టపడితే అందరికీ మేలు జరుగుతుంది, ఒకరు బాధపడితే అందరూ ఆ బాధను పంచుకుంటారు. ఈ భావన భారతీయ కుటుంబ వ్యవస్థలో దాగి ఉంది. అందుకే మన పూర్వీకులు వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామూహిక శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామీణ భారతాన్ని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఒకప్పుడు గ్రామాల్లో ఇల్లు కట్టుకోవాలన్నా, పెళ్లి జరపాలన్నా, పంట కోయాలన్నా గ్రామస్థులు కలిసి సహాయం చేసేవారు. ఒకరి ఇంట్లో శుభకార్యం జరిగినా, దుఃఖకార్యం జరిగినా మొత్తం గ్రామం అండగా నిలబడేది. ఈ పరస్పర సహకారం వల్లే సమాజంలో ఐక్యత, భద్రత, మానవీయత పెరిగేవి.


సంక్రాంతి, దసరా, దీపావళి, ఉగాది వంటి పండుగలు కేవలం వ్యక్తిగత ఆనందం కోసం మాత్రమే కాదు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, పొరుగువారితో కలిసి జరుపుకునే సామూహిక ఉత్సవాలు. భారతీయ ధర్మశాస్త్రాలు కూడా వ్యక్తికి హక్కులతో పాటు బాధ్యతలను గుర్తు చేశాయి. తల్లిదండ్రుల పట్ల బాధ్యత, గురువుల పట్ల గౌరవం, సమాజం పట్ల కర్తవ్యం, ప్రకృతి పట్ల కృతజ్ఞత వంటి విలువలను చిన్నప్పటి నుంచే బోధించాయి. మనిషి కేవలం తన కోసమే జీవించకుండా, తన వల్ల ఇతరులకు కూడా మేలు జరిగేటట్లు జీవించాలని ఉపదేశించాయి.

భారతదేశ చరిత్రలోని మహనీయుల జీవితాలు కూడా ఇదే సత్యాన్ని ప్రతిబింబిస్తాయి. వారు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ హితం కోసం కృషి చేశారు. వారి సేవాభావం వల్లే కోట్లాది మంది జీవితాల్లో మార్పు వచ్చింది. భారతీయ కుటుంబ వ్యవస్థ కూడా పరస్పర త్యాగానికి ఒక గొప్ప ఉదాహరణ. భగవానుడైన శ్రీ కృష్ణుడు ఈ భూమిపై ఏర్పరచిన ప్రణాళిక కూడా బృందావనం. అంటే బృందాలుగా అవనం చెందడం అంటే బృందాలుగా తరించడం. ఒకరికోసం కాకుండా అందరి కోసం జీవించడం. కలిసి మెలిసి ఆనందంగా జీవించడం.

అందువల్ల "నేను ఎలాగైనా ఉంటాను, ఇతరులు ఏమనుకున్నా నాకు సంబంధం లేదు" అనే ధోరణి భారతీయ సంస్కృతి బోధించే జీవన తత్వానికి విరుద్ధమైనది. నిజమైన ఆత్మవిశ్వాసం అంటే ఇతరులను పట్టించుకోకుండా జీవించడం కాదు. తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకుంటూనే సమాజంతో సామరస్యంగా మెలగడం. నిజమైన స్వాతంత్ర్యం అంటే బాధ్యతల నుంచి పారిపోవడం కాదు. తన బాధ్యతలను గుర్తించి నిర్వర్తించడం. ఇదే భారతీయ సంస్కృతి వేల సంవత్సరాలుగా మనకు బోధిస్తున్న శాశ్వత సత్యం. అదే పరస్పరత్వం.

# ఏపీఎన్ఆర్టీ సెల్ చొరవతో ఆస్తి వివాదంలో సత్వర న్యాయం

అమెరికాలో నివసిస్తున్న ప్రవాసాంధ్రురాలు శ్రీమతి భువనేశ్వరి కొండూరి తన స్వగ్రామమైన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలో నివసిస్తున్న వృద్ధ తండ్రి భద్రత, కుటుంబ ఆస్తి రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ఎన్ఆర్టీ సెల్‌ను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు ప్రకారం, ఇటీవల రెండు కళ్లకు క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేయించుకున్న ఆమె తండ్రి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, తాను మరియు తన సోదరుడు అమెరికాలో ఉండటంతో ఆయనకు తోడుగా ఎవరూ లేరు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని పొరుగింటి వ్యక్తి పదేపదే ఇంటి ప్రహరీ గోడను ధ్వంసం చేయడానికి ప్రయత్నించడం, అనుమతి లేకుండా ఆస్తిలోకి ప్రవేశించడం, స్థలాన్ని కొలవడం, అద్దెదారుల ఇంటిపై ఇటుకలు విసరడం, వివాదాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఆమె ఎన్ఆర్టీ సెల్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన ఏపీ ఎన్ఆర్టీ సెల్, స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టింది. ఎన్ఆర్టీ సెల్ జోక్యంతో తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 258/2026 కింద నిందితుడిపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. సకాలంలో స్పందించి తన వృద్ధ తండ్రికి రక్షణ కల్పించడంతో పాటు ఆస్తి వివాదంలో పోలీసు చర్యలు చేపట్టేలా చేసిన ఆంధ్రప్రదేశ్ ఎన్ఆర్టీ సెల్‌కు శ్రీమతి భువనేశ్వరి కొండూరి కృతజ్ఞతలు తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్ఆర్టీ సెల్ అత్యవసర పరిస్థితుల్లో భరోసాగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు.




## మెరైన్ ఇంజనీర్ పట్నాల సురేష్ మృతదేహ తరలింపుకు సహాయపడిన APNRT

విశాఖపట్నానికి చెందిన మెరైన్ చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ కుటుంబానికి దూరంగా నెలల తరబడి సముద్రంలో విధులు నిర్వహిస్తూ దేశ విదేశాల మధ్య వాణిజ్య నౌకలకు సేవలందిస్తుండేవారు. మరో వారంలో స్వగ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి 15వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఆయన ఒమాన్ తీరంలో వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే APNRT Society ఆయన కుటుంబసభ్యులతో మాట్లాడింది. భారత రాయబార కార్యాలయం, ఒమాన్ ప్రభుత్వం, సంబంధిత అధికారులతో సమన్వయం




చేసి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావాడానికి కృషి చేసింది. ప్రతి దశలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయాన్ని అందించింది. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చింది. సురేష్ మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియలో ఒమాన్‌లోని తెలుగు సంఘాలు, ప్రవాసాంధ్రులు విశేష సహకారం అందించారు. అక్కడి అధికారులతో సమన్వయం చేయడం నుంచి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం వరకు నిరంతరం కుటుంబానికి అండగా నిలిచారు. విదేశీ నేలపై తమ మనిషి కోసం తెలుగు సమాజం చూపిన ఆప్యాయత, సేవాభావం కుటుంబ సభ్యులకు గొప్ప ధైర్యాన్నిచ్చింది. సురేష్ మృతదేహం స్వదేశానికి చేరుకున్న తర్వాత అంతిమయాత్ర వరకు అన్ని ఏర్పాట్లలో APNRT Society సహకరించింది. కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు APNRT ఉచిత అంబులెన్స్ సేవను అందించి, మృతదేహాన్ని గౌరవప్రదంగా తరలించే ఏర్పాట్లు చేసింది. ఈ సేవ కుటుంబ సభ్యులకు ఎంతో ఊరటనిచ్చింది.

## APNRT సేవలకు భార్గవి కృతజ్ఞతలు

ఈ సందర్భంగా సురేష్ భార్య భార్గవి భావోద్వేగానికి లోనయ్యారు. అత్యంత క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ఒమాన్‌లోని తెలుగు సంఘాలకి , భారత రాయబార కార్యాలయానికి ముఖ్యంగా ప్రతిరోజూ తనకు వివరాలు తెలియచేస్తూ మద్దతుగా నిలిచినా APNRT Society కి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి దశలో APNRT Society తమకు సమాచారం అందిస్తూ, ధైర్యం చెబుతూ, సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిందని ఆమె పేర్కొన్నారు.

## ప్రవాసాంధ్రులకు భరోసాగా APNRT

ఈ ఘటన మరోసారి ఒక విషయాన్ని స్పష్టం చేసింది. ప్రపంచంలో ఎక్కడైనా ప్రవాసాంధ్రులకు కష్టసమయంలో అండగా నిలవాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, APNRT Society పనిచేస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సమన్వయం, సహాయక చర్యలు, స్వదేశానికి తరలింపు, కుటుంబ సభ్యులకు అవసరమైన సేవలు అందించడంలో APNRT కీలక పాత్ర పోషిస్తోంది.




## 1. Case Details – June

Section / Department: APNRI Cell

| Category | No. of Cases |
|---|---|
| Property Disputes with criminal intimidation | 5 |
| Cheating | 6 |
| Marital | 0 |
| Others (Harassment, Death Investigation etc.) | 5 |
| Total Cases Received | 16 |

## 2 Calls Received and Made

| Description | No. of Calls |
|---|---|
| Incoming Calls | 102 |
| Outgoing Calls | 123 |
| WhatsApp Calls | 107 |
| Total Calls | 332 |

## 3. Action Taken – for the previous month (May)

| Status | No. of Cases |
|---|---|
| Under Investigation | 18 |
| Petition Pending at Court | 0 |
| Resolved | 01 |
| Details Required from Petitioner | 0 |

| | |
|---|---|
| Total Cases | 19 |

## 4. Country-wise Case Distribution

| S. No. | Country | Total Cases |
|---|---|---|
| 1 | USA | 06 |
| 4 | Middle East | 03 |
| 6 | UK | 01 |
| 8 | Australia | 01 |
| 9 | Maldives | 01 |
| 10 | Myanmar | 01 |
| 11 | India | 03 |
| Total | | 16 |

## 5. Action Taken – Department-wise

| Action | No. of Cases |
|---|---|
| Informed to Revenue Authorities | 0 |
| Informed to Local Police | 13 |
| Currently with CID (NRI Cell) sent for approval | 01 |
| Others (Intelligence, Municipal Authorities, APNRT, Labour Dept., RDO, RERA, Civil Court Advice, etc.) | 0 |
| Details Required from Petitioner | 0 |
| Resolved | 02 |
| Cases Pending in Court | 0 |
| To Settle with Elders | — |
| Grand Total for the month of June | 16 |

## విద్యార్థుల కొరకు ప్రయోజనాలు: (ప్రీమియం Rs.218/- ఒక సంవత్సరానికి) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

### ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

### ప్రమాదం వలన సంభవించే గాయాల వల్ల అస్వస్థతకు గురైతే

- ప్రమాదం వలన సంభవించే గాయాలకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు
- **ప్రమాదంకు గురై చదువు కొనసాగించడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు**

**కావాల్సిన పత్రాలు/ డాక్యుమెంట్స్ (ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు):**

- పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ
- పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ
- ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్)

24/7

మరిన్ని వివరాలకు APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్
**+91 863 2340678**

వాట్సాప్ నెంబర్
**+91 8500027678**

insurance@apnrts.com ను సంప్రదించగలరు

**ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, APNRT సొసైటీ ద్వారా "ప్రవాసాంధ్ర భరోసా బీమా" పథకాన్ని అందిస్తోంది.**



apnrts.ap.gov.in /APNRTS /APNRTSOfficial

### ఈ బీమా పొందాలంటే

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన, ఉద్యోగులు, వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం రూ. 590/-లు మరియు విద్యార్థులు ఒక (01) సంవత్సరానికి కేవలం రూ.218/-లు చెల్లించి ఈ బీమా పొందవచ్చు

## ఉద్యోగులు, వలస కార్మికుల కొరకు ప్రయోజనాలు: (ప్రీమియం Rs.590/- 3 సంవత్సరాలకు) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

### ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
- **ప్రమాదం వలన మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి ఖర్చుల క్రింద బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి రూ. 50 వేల వరకు చెల్లింపు**




### కంపెనీ యాజమాన్యంతో న్యాయపరమైన సమస్యలకు

ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏదైనా సమస్యలు తలెత్తినట్లైతే, ఆ సమస్యల పరిష్కారానికి అయ్యే **న్యాయ పరిష్కార ఖర్చుల క్రింద రూ.45 వేల వరకు చెల్లింపు**

### ప్రమాదం వలన సంభవించే గాయాలు / అస్వస్థతకు గురైతే

- **ప్రమాదం వలన సంభవించే గాయాలు/ అస్వస్థత చికిత్సకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు**
- ప్రమాదం/అస్వస్థతకు గురై ఉద్యోగం చేయడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

### మహిళా ఉద్యోగులకు

బీమా చేయబడిన మహిళా ప్రవాసాంధ్రులు (ఉద్యోగులు) **బీమా కాలపరిమితిలో సాధారణ ప్రసూతి ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 35 వేల** వరకు లేదా **సిజేరియన్ ఆపరేషన్ ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 50 వేల** వరకు చెల్లింపు



# సున్నుండలు – ఆంధ్రుల సంప్రదాయ పోషకాహారం



సున్నుండలు తెలుగు వారి సంప్రదాయ తీపి వంటకాలలో ఒకటి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో శుభకార్యాలు, పండుగలు, బాలింతల సంరక్షణలో సున్నుండలకు ప్రత్యేక స్థానం ఉంది. మినప్పప్పు, నెయ్యి, పంచదార లేదా బెల్లంతో తయారయ్యే ఈ లడ్డూలు రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.

మినప్పప్పులో ప్రోటీన్లు, కాల్షియం, ఇనుము సమృద్ధిగా ఉండటంతో ఎముకల బలానికి, కండరాల పెరుగుదలకు దోహదపడుతుంది. అందువల్ల చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు, వృద్ధులు సున్నుండలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. పూర్వం ప్రతి ఇంటిలో సున్నుండలు తయారు చేసి నిల్వ చేసుకునే సంప్రదాయం ఉండేది. బెల్లంతో చేసిన సున్నుండలు మరింత పోషకవంతంగా ఉంటాయి. జీడిపప్పు, బాదంపప్పు పొడి కలిపితే రుచి, పోషక విలువలు మరింత పెరుగుతాయి.

## సున్నుండల తయారీ విధానం

**కావలసిన పదార్థాలు**

* మినప్పప్పు – 1 కప్పు
* పంచదార పొడి లేదా బెల్లం పొడి – ¾ కప్పు
* నెయ్యి – 4 నుండి 5 టేబుల్ స్పూన్లు
* యాలకుల పొడి – ½ టీస్పూన్

**తయారీ విధానం**

1. మినప్పప్పును శుభ్రంగా కడిగి పూర్తిగా ఆరబెట్టాలి.
2. బాణలిలో మినప్పప్పును తక్కువ మంటపై బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి.
3. చల్లారిన తరువాత మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి.
4. ఇందులో పంచదార పొడి లేదా బెల్లం పొడి, యాలకుల పొడి కలపాలి.
5. కరిగించిన నెయ్యిని కొద్దికొద్దిగా పోస్తూ బాగా కలపాలి.
6. చేతికి నెయ్యి రాసుకుని మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చుట్టాలి.
7. రుచికరమైన సున్నుండలు సిద్ధం.




Powered by NamastheAndhra.com